మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శనివారం | 12-07-2025 | సంపుటి : 14 | సంచిక :36 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Saturday | 12-07-2025 | Volume :14 | Issue:36 | Pages:8 | Cost : 3 |

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలుకరులు కావలెను.
సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## మహిళలకు పండగ లాంటి వార్త.




మహిళా స్వయం సహాయక సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రూ.344 కోట్ల వడ్డీ లేని రుణాలు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ సెర్ప్‌కు నిధులు మంజూరు చేసింది. ఇందులో రూ. 300 కోట్లు గ్రామీణ మహిళ సంఘాలకు కేటాయించగా.. పట్టణ మహిళా సంఘాలకు రూ. 44 కోట్లు కేటాయించారు. రేపటి నుంచి ఈ నెల 18వ తేదీ వరకు మహిళా సంఘాల ఖాతాల్లో వడ్డీలు జమ చేయనున్నారు. ఈ మేరకు అన్ని నియోజకవర్గాల్లోని మంత్రులు, ఎమ్మెల్యేలు చెక్కులు పంపిణీ చేయనున్నారు. అలాగే ప్రమాద బీమా, లోన్ బీమా చెక్కులను సైతం పంపిణీ చేయనున్నట్లు తెలిసింది. వడ్డీలేని రుణాలు బీఆర్ఎస్ హయాంలో నిలిపోయిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్ సర్కార్ అప్పట్లో సుమారు రూ. 3000 కోట్లకు పైగా బకాయిలు పెట్టింది. అయితే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వడ్డీలేని రుణాల చెల్లింపుపై నిర్ణయం తీసుకున్నట్లు కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. మంత్రి సీతక్క చొరవతో మహిళా సాధికారతకు ఊతం లభించిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు

## హొటల్ గదిలో నోట్ల కట్టలతో మంత్రి..

ఓ మంత్రికి సంబంధించిన వీడియో సోషల్ మీడియా వైరల్ అవుతోంది. హొటల్ గదిలో నోట్ల కట్టల బ్యాగుతో ఉన్న మంత్రిని చూసి అంతా అవాక్కవుతున్నారు. ఈయన ఎవరో కాదు.. మహారాష్ట్రకు చెందిన మంత్రి సంజయ్ షిర్సాత్. అవినీతి ఆరోపణలపై ఆదాయ పన్ను శాఖ అధికారుల నుంచి నోటీసులు అందుకున్న ఈయన.. ఆ మరుసటి రోజు ఇలా నోట్ల కట్టలతో కనిపించడం చర్చనీయాంశంగా మారింది.మహారాష్ట్ర చెందిన మంత్రి సంజయ్ షిర్సాత్‌కు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోను శివసేన వర్గానికి చెందిన సంజయ్ రౌత్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ వీడియోలో





మంత్రి సంజయ్ హొటల్ గదిలో బెడ్‌పై కూర్చుని ఫోన్ మాట్లాడుతూ ఉండగా.. ఆ పక్కనే కింద బ్యాగ్‌లో నోట్ల కట్టలు ఉన్నట్లు కనిపిస్తోంది. ఈ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన సంజయ్ రౌత్.. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌పై తనకు జాలిగా ఉందన్నారు. ఈ ఘటన ఆయన నిస్సహాయతకు నిదర్శనంగా ఉందని పేర్కొన్నారు.

2 లో

### తెలంగాణలో

## భూ సమస్యలకు చెక్.

**ఇకపై గ్రామానికో జీపీవో, మండలానికి 4-6 సర్వేయర్లు.. మంత్రి పొంగులేటి!**



రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక గ్రామ పంచాయతీ అధికారిని (జీపీవో), ప్రతి మండలానికి భూ విస్తీర్ణాన్ని బట్టి నాలుగు నుంచి ఆరు మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు నియమించనున్నట్టు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా శిక్షణ పొందిన సర్వేయర్లకు ఈ నెల 27న అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జేఎన్‌టియు ఆధ్వర్యంలో 28, 29 తేదీల్లో ల్యాబ్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తారు. ఫలితాలను ఆగస్టు 12న ప్రకటిస్తారు. అర్హత సాధించిన అభ్యర్థులకు 40 రోజుల అప్రెంటిస్ శిక్షణ ఉంటుందని తెలిపారు.

దరఖాస్తుల వెల్లువ: 10 వేల మందికి శిక్షణ

లైసెన్స్‌డ్ సర్వేయర్ల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించగా 10 వేల మంది అభ్యర్థులు స్పందించారు. వీరిలో మే

2 లో

### అసెంబ్లీకి కాదు...

## జనాల్లోకి రావడం లేదు





హైదరాబాద్, జులై 11: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. ఆయన జనాల్లోకి సైతం వెళ్లడం లేదన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ జనాల్లోకి వెళ్తున్నారని గుర్తు చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో విలేకర్లతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. బీఆర్ఎస్ నేతల మాటలు మితిమీరి పోయాయంటూ మండిపడ్డారు.కర్ణాటక తరహాలో తమ ప్రభుత్వంలో పవర్ షేరింగ్ ఏమి లేదని స్పష్టం చేశారు. అందరం కలిసి టీమ్ వర్క్‌గా చేస్తున్నామని వివరించారు. అయితే రూ. 2 లక్షలు దాటిన వారికి రుణ మాఫీ చేయకూడదన్నది ప్రభుత్వ విధాన నిర్ణయమని ఆయన గుర్తు చేశారు. రేషన్ కార్డు ఆధారంగానే కుటుంబంలో రుణ మాఫీ జరుగుతుందని చెప్పారు. సన్నం బియ్యం పథకం విజయవంతమైందని సంతోషం వ్యక్తం చేశారు. గతంలోగా రేషన్ బియ్యం పక్క దారి పట్టడం లేదని తెలిపారు. మహిళలకు మహాలక్ష్మీ పేరిట చేపట్టిన ఉచిత బస్సు పథకానికి మంచి స్పందన వస్తుందని హర్షం వ్యక్తం చేశారు. మరో మూడు వేల బస్సులు కొనేందుకు తమ ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని వివరించారు.ఇక ఫోర్త్ సిటీ పనులు జరుగుతున్నాయన్నారు. మూసి సుందరీకరణ తమ ప్రభుత్వం హయంలో పూర్తి అవుతుందని స్పష్టం చేశారు. గాంధీ ఘాట్ వరకు సుందరీకరణ జరిగి తీరుతుందని ఆయన కుండ బద్దలు కొట్టారు. అందుకు సంబంధించి అన్ని పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు కూడా వస్తుందన్నారు.తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చేది లేదని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జోస్యం చెప్పారు. పాశమైలారంలోని పారిశ్రామిక వాడలో చోటు చేసుకున్న సిగాచి సంస్థలో ప్రమాదంపై ఇప్పటికే ప్రభుత్వం విచారణకు ఆదేశించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇటీవల జరిగిన రాష్ట్ర పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సమావేశంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ పని తీరు పట్ల ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున్ ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ సంతృప్తి వ్యక్తం చేశారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వివరించారు.

## తక్షణమే ఆ ఉద్యోగులను తొలగించండి

తిరుమల తిరుపతి దేవస్థానంలో అన్యమత ఉద్యోగులపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తన పుట్టిన రోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు బండి సంజయ్. అనంతరం కీలక వ్యాఖ్యలు చేశారు. టీటీడీలో వెయ్యి మంది అన్యమత ఉద్యోగులు ఉన్నారుని.. వారిని వెంటనే తొలగించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ విషయంలో టీటీడీని రిక్వెస్ట్ చేయడం లేదు.. ఘాటుగా హెచ్చరిస్తున్నానని చెప్పారు బండి సంజయ్. ఇంకెన్ని రోజులు అన్యమతస్తులను కొనసాగిస్తారు.. వెంటనే ఫుల్ స్టాప్ పెట్టాలని డిమాండ్ చేశారు. ఓటు బ్యాంక్ రాజకీయాలకు టీటీడీని వాడుకోవద్దంటూ బండి రిక్వెస్ట్ చేశారు. మసీదులు, చర్చిల్లో బొట్టుపెట్టుకునే హిందువులకు ఉద్యోగాలిస్తారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా ఆ అనవాయితీని ఎందుకు కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే వాళ్లను ఉద్యోగాలనుండి తొలగించాలని



బండి సంజయ్ డిమాండ్ చేశారు. హిందువుల ఆస్తి తిరుమల. విదేశీయులు, అన్యమతస్తులు స్వామివారిని దర్శించుకోవాలంటే డిక్లరేషన్ తప్పనిసరి. దురదృష్టమేమిటంటే టీటీడీలో వెయ్యి మందికిపైగా ఇతర మతస్తులు ఉద్యోగాలు చేస్తున్నారు. వారికి హిందు మతంపై, దేవుడిపై నమ్మకం లేదు. అట్లాంటోళ్లకు ఉద్యోగాలివ్వమేంటి? వాళ్లను కొనసాగించడమేంటి? ఇట్లాంటి పద్ధతి మంచిది కాదు. ఇతర మతస్తులు టీటీడీలో పనిచేస్తున్నందున ఆచార వ్యవహారాల్లో తేడా వస్తోంది. స్వామివారిపై నమ్మకంలేని వ్యక్తులకు జీతాలిచ్చి ఎందుకు పోషిస్తున్నారు. హిందువులంతా దీనిని వ్యతిరేకిస్తున్నారు. ఎప్పుడో వాళ్లను నియమించారని చెప్పి తప్పించుకోవడం సరికాదు. తక్షణమే వాళ్లను తొలగించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఆ దేవాలయాలను అభివృద్ధి చేయాలి:

తెలుగు రాష్ట్రాల్లో కనీసం ధూపదీప నైవేద్యాలకు నోచుకోని దేవాలయాలను గుర్తించి టీటీడీ నిధులు కేటాయించాలని బండి

2 లో

## కాళేశ్వరం కమిషన్‌కి కీలక విషయాలు

హైదరాబాద్: కాళేశ్వరం కమిషన్ చీఫ్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ ఎదుట మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఇవాళ(శుక్రవారం) విచారణకు హాజరయ్యారు. బీఆర్కే భవన్‌లో మరోసారి పీసీ ఘోష్ కమిషన్‌ను హరీశ్‌రావు కలిశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మరింత అదనపు సమాచారాన్ని ఇచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజ్‌లపై ఆరుసార్లు కేబినెట్ ఆమోదం, అలాగే అసెంబ్లీలో కూడా మూడుసార్లు ఆమోదం తెలిపిందని గుర్తుచేశారు. ఈ

2 లో



### రాజాసింగ్ రాజీనామాకు

## బీజేపీ అధిష్టానం ఆమోదం..

**రాజాసింగ్ రాజీనామాను బీజేపీ అధిష్ఠానం ఆమోదించింది. తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష ఎంపికపై రాజాసింగ్ అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఆయన పార్టీకి రాజీనామా ఇచ్చారు. జూన్ 30న రాజాసింగ్ రాజీనామా లేఖను పంపగా.. రాజాసింగ్ రాజీనామాను జేపీ నడ్డా ఆమోదించారు.**

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను బీజేపీ అధిష్టానం ఆమోదించింది. ఇటీవల జరిగిన %దీభీ% రాష్ట్ర అధ్యక్ష ఎంపికపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. రాంచందర్‌రావుకు పార్టీ పగ్గాలు అప్పగించడంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నా రాజాసింగ్ బీజేపీకి రాజీనామా చేశారు. జూన్ 30న తన రాజీనామా లేఖను అధిష్టానానికి పంపారు రాజాసింగ్. మరోవైపు, బీజేపీకి రాజీనామా చేసినా.. హిందుత్వం కోసం పోరాడుతూనే ఉంటాను అని గతంలోనే రాజాసింగ్ ప్రకటించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా పని చేసిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లపై గతంలో రాజాసింగ్ అనేక ఆరోపణలు చేశారు. తాజాగా రాజాసింగ్ రాజీనామాను పార్టీ ఎట్టకేలకు



ఆమోదం తెలిపింది. దీనిపై రాజాసింగ్ స్పందించాల్సి ఉంది. అలాగే ఆయన భవిష్యత్తు నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది. అటు ఎమ్మెల్యే పదవిపై కూడా ఆయన స్పందించాల్సి ఉంది.

## హొటల్ గదిలో నోట్ల కట్టలతో మంత్రి..

2019, 2024 అసెంబ్లీ ఎన్నికల మధ్య మంత్రి సంజయ్ షిర్సాత్ అక్రమంగా అనేక కోట్ల రూపాయల ఆస్తులు కూడబెట్టాడనే అంశంపై అధికారుల నుంచి నోటీసులు అందుకున్నారు. అయితే ఆ మరుసటి రోజే ఇలా హొటల్లో నోట్ల కట్టలతో బయటపడడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై మంత్రి సంజయ్ షిర్సాత్ స్పందిస్తూ ఆ బ్యాగులో ఉన్నది నగదు కాదని, బట్టలు ఉన్నాయని చెప్పారు. అలాగే తనపై ఆదాయ పన్ను శాఖ అధికారులు ఇచ్చిన నోటీసులపైనా వివరణ ఇచ్చారు. తనకు నోటీసులు ఇచ్చిన మాట వాస్తవమేనని, తనపై కొంతమంది ఆదాయపు పన్ను శాఖకు ఫిర్యాదు చేశారని, దాని ఆధారంగానే తనకు నోటీసులు ఇచ్చారని చెప్పారు. అయితే దీనిపై వివరణ ఇచ్చేందుకు కొంత గడువు కావాలని కోరినట్లు తెలిపారు. తాను ఎలాంటి అవినీతికీ పాల్పడలేదని, త్వరలో దీనిపై సరైన సమాధానం ఇస్తానంటూ మంత్రి షిర్సాత్ పేర్కొన్నారు. ఈయన ప్రస్తుతం ఔరంగాబాద్ (పశ్చిమ) ప్రాంతం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న విషయం తెలిసిందే.

## తెలంగాణలో భూ సమస్యలకు చెక్. ఇకపై గ్రామానికో జీపీవో, మండలానికి 4-6 సర్వేయర్లు.. మంత్రి పొంగులేటి!

26 నుంచి మొదటి విడతగా 7 వేల మందికి శిక్షణ ప్రారంభమైంది. ఈ నెల 26తో వీరికి 50 రోజుల శిక్షణ పూర్తవుతుంది. మిగిలిన 3 వేల మందికి ఆగస్టు రెండో వారం నుంచి శిక్షణ ప్రారంభం కానుంది. మరోవైపు విఆర్వో, వీఆర్ఏలకు అవకాశం కల్పించానే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేక అర్హత పరీక్ష నిర్వహించగా 3,554 మంది ఎంపికయ్యారు. రెవెన్యూ సంఘాల అభ్యర్థనపై మళ్లీ ఈ నెల 27న మరోసారి అర్హత పరీక్ష నిర్వహించనున్నారు. నక్షా లేని గ్రామాల్లో రీసర్వే విజయవంతంగతంలో మానవయంతంగా మినహాయించిన 413 నక్షా లేని గ్రామాల్లో రీసర్వే ప్రక్రియ ప్రారంభమైంది. ఇందులో భాగంగా 5 గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుగా సర్వే విజయవంతంగా పూర్తయింది. సలార్ నగర్ (మహబూబ్‌నగర్), కొమ్మనాపల్లి (జగిత్యాల్), ములుగుమడ (ఖమ్మం), నూగూరు (ములుగు), షాహిద్ నగర్ (సంగారెడ్డి) గ్రామాల్లో మొత్తం 2,988 ఎకరాల్లో భౌతిక సర్వేను అధికారులు నిర్వహించారు. రైతుల సమక్షంలో, ఎలాంటి వివాదాలకు తావులేకుండా ఈ ప్రక్రియ ముగిసినట్టు మంత్రి తెలిపారు. దీనివల్ల భూములపై స్పష్టత, యాజమాన్యంలో పారదర్శకత, భూ వివాదాల పరిష్కారానికి మార్గం ఏర్పడనుంది. మిగిలిన గ్రామాల్లో కూడా రీసర్వే చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు.అవినాభావ సంబంధం: రెవెన్యూ-సర్వే విభాగాలుసర్వే విభాగాన్ని బలోపేతం చేయడం ద్వారా రెవెన్యూ సేవల మెరుగుదలకు దోహదపడుతుందన్న మంత్రి.. గత పది సంవత్సరాల్లో ఈ విభాగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ప్రారంభించిన ఈ నూతన దిశలో అడుగులు, భవిష్యత్‌లో భూసంబంధిత సేవలను, సమస్యలను పరిష్కరించేందుకు సహాయపడుతాయన్నారు.

## తక్షణమే ఆ ఉద్యోగులను తొలగించండి

సంజయ్ కోరారు. కరీంనగర్ లో భూమిపూజ చేసిన శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని వెంటనే నిర్మించాలని బండి సంజయ్ కోరారు. ఇల్లందకుంట రామాలయం, కొండగట్టు అంజన్న ఆలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు. బండికి ప్రధాని మోదీ జన్మదిన శుభాకాంక్షలు: బండి సంజయ్ పుట్టిన రోజు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఉపరాష్ట్రపతి జగదీశ్ ధన్కడ్, హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిసహా పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రముఖులు బండి సంజయ్‌కి శుభాకాంక్షలు తెలుపుతూ సందేశం పంపారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీవారిని కోరుకున్నట్లు బండి సంజయ్ తెలిపారు. ప్రశాంత వాతావరణంలో జీవించాలి. దేశం కోసం, సనాతన ధర్మ రక్షణ కోసం కలిసికట్టుగా ఉంటూ చేదోడు వాదోడుగా ఉండాలి. శక్తివంతమైన భారత్ నిర్మాణం కోసం, దేశాభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తున్న ప్రధాని మోదీకి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించేలా శక్తి సామర్థ్యాలు కల్పించాలని స్వామి వారిని వేడుకున్నానని బండి సంజయ్ చెప్పారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహ్రాయం అందజేసిన గీతాంజలి యూత్ అసోసియేషన్ సభ్యులు

**నాగారం, నమస్తే హైదరాబాద్:(జులై 11)** నాగారం మండల కేంద్రానికి చెందిన బొబ్బలి అవిలయ్య ఇటివల అనారోగ్యంతో మతి చెందాడు. ఈ సందర్భంగా స్థానిక గీతాంజలి యూత్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామార్శించి, రూ.6000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి యూత్ అసోసియేషన్ సభ్యులు, కుటుంబ సభ్యులు బొబ్బలి కనకయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## చిన్నమడూరు గ్రామంలో పాఠశాలకు పూర్వ విద్యార్థులు బీరువా పోడియం అందజేత




**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం చిన్నమడూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1993. 94 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో, శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బీరువా పోడియం బహుకరణ అందజేశారు. ఈ కార్యక్రమంలో. ప్రధానోపాధ్యాయురాలు కళావతి పూర్వ విద్యార్థులు. దూసరి గణపతి, గొడుగు కుమార్, సోమ వెంకటయ్య, కిషన్, సోమయ్య, ఉపేందర్, అంజయ్య, తదితరులు, పాల్గొన్నారు.

# కాళేశ్వరం కమిషన్‌కి కీలక విషయాలు చెప్పిన హరీష్‌రావు

వివరాలన్నీ డాక్యుమెంట్లతో సహా కమిషన్‌కు ఇచ్చానని తెలిపారు. మిగిలిన వివరాలు ప్రభుత్వం దగ్గరే ఉన్నాయని వెల్లడించారు మాజీ మంత్రి హరీష్‌రావు.అసెంబ్లీలో కూడా మూడుసార్లు ఆమోదించారని మాజీ మంత్రి హరీష్‌రావు తెలిపారు. ఈ వివరాలన్నీ డాక్యుమెంట్లతో సహా కమిషన్‌కు ఇచ్చానని చెప్పుకొచ్చారు. మిగిలిన వివరాలు రేవంత్ ప్రభుత్వం దగ్గరే ఉన్నాయని వివరించారు. కమిషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సమాచారం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినవన్నీ అసత్యాలేనని ఆరోపించారు. 50 ఏళ్లుగా కాంగ్రెస్‌వి అబద్ధాలు, మోసాలేనని విమర్శించారు. కృష్ణా జలాల్లో 299 టీఎంసీల కేటాయింపు కాంగ్రెస్ పాపమేనని మండిపడ్డారు. సెక్షన్ 3 కింద నీళ్లు పంపిణీ చేయాలని అప్పుడే అడిగారని హరీశ్‌రావు గుర్తుచేశారు. ప్రజా భవన్‌లో కాళేశ్వరంపై ఇచ్చింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు...కవర్ పాయింట్ ప్రజెంటేషన్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానం, అహంకారం బయటపెట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లు చేసిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకోవడానికి కవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని దెప్పిపొడిచారు. 299 టీఎంసీల పేరుతో శాశత్వ ఒప్పందమని సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ఆనాడే 299 టీఎంసీలకి ఉమ్మడి రాష్ట్రంలో ఒప్పందం చేశారని గుర్తుచేశారు. శాశ్వత ఒప్పందం కేసీఆర్ చేసి ఉంటే...సెక్షన్ 3 కోసం పోరాటం ఎందుకు చేస్తారని నిలదీశారు.సెక్షన్-3 విషయంలో ఉమా భారతి, గడ్కరీనీ కలిశారని చెప్పుకొచ్చారు మాజీ మంత్రి హరీష్‌రావు. కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేసి సెక్షన్-3ని కేసీఆర్ సాధించారని మాజీ మంత్రి హరీష్‌రావు ఉద్ఘాటించారు. బోర్డు తాత్కాలిక నీటి వినియోగం కోసం ఒప్పందం చేస్తుందని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి సైతం 299 టీఎంసీలకు సంతకాలు చేశారని మరి మీరు ఎలా చేశారని ప్రశ్నించారు. కృష్ణా నదిలో తెలంగాణ వాటాను రేవంత్ ప్రభుత్వం సాధించాలని కోరారు. రేవంత్ రెడ్డి అజ్ఞానంతో మాట్లాడారని.. తాను చాలా బాధతో చెబుతున్నానని అన్నారు. కృష్ణానదిని దోచుకో అని రేవంత్ రెడ్డి చంద్రబాబుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానాన్ని తాను బయటపెట్టిన తర్వాత ఆయన మాట మార్చారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఎలాగూ తెలియదు... ఉత్తమ్ కుమార్ రెడ్డికి కూడా తెలీదు అంటే బాధేస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు చెప్పినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందా అని ప్రశ్నించారు. 573 టీఎంసీలు చాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పడం అజ్ఞానమని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు.

ఆ ప్రాజెక్ట్‌లని రేవంత్‌రెడ్డి ఖాతాలో వేసుకున్నారు

'400 ఏళ్ల కింద కాకతీయులు, నిజాం కాలంలో కట్టిన ప్రాజెక్ట్‌లని రేవంత్‌రెడ్డి ఖాతాలో వేసుకున్నారు. దేశానికి స్వాతంత్రం రాకముందు కట్టిన ప్రాజెక్ట్‌లను కూడా ఆయన ఖాతాలో వేసుకున్నారు. కాంగ్రెస్ 6లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తే...బీఆర్ఎస్ పాలనలో 48 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. తుమ్మడిహెట్టి నుంచి బ్యారేజ్ మార్పుపై సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రప్రభుత్వాన్ని తప్పుబడుతున్నారు. కేంద్రం ఎందుకు అనుమతి ఇచ్చిందో ప్రశ్నించండి. 160 టీఎంసీలకు కేంద్రం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అనుమతి తేలేదు?. అసెంబ్లీలో చర్చకు మేము సిద్ధం. మా మైక్ కట్ చేయకుండా, అసెంబ్లీ నుంచి పారిపోవద్దు. రేవంత్ 20 నెలల పాలనలో ఇప్పుడు ఒక్క చెరువు, చెక్ డ్యామ్ అయినా కట్టించారా.?. కేసీఆర్ ప్రభుత్వం ఏం చేయనిది నీళ్లు ఎలా వచ్చాయి.. పంటలు ఎలా పండాయి. కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లను వాడటం లేదు... 6శాతం నీళ్లను తక్కువగా వాడారు' అని హరీష్‌రావు విమర్శించారు.

# అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోపే నూతన రేషన్ కార్డులను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి దక్కింది

### కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుపులేటి వెంకటరెడ్డి



**నాగారం, నమస్తే హైదరాబాద్:(జులై 11)** అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోపే నూతన రేషన్ కార్డులను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి దక్కిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుపులేటి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరుమలగిరిలో ఈనెల14న జరిగే సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలు నూతన రేషన్ కార్డులకు నోచుకోలేదన్నారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోపే ప్రజలకు రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ, రైతుబరోసా, ఆహార భద్రతకు పెద్దపీట వేస్తూ సన్న బియ్యం పంపిణీ వంటి సంక్షేమ పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అమలయ్యే రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో చేపట్టడం ఎమ్మెల్యే మందుల సామేలు గొప్పతనానికి నిదర్శనమన్నారు. ఈ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆయనతో పాటు కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# జూలై 16న విహెచ్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ ఆధ్వర్యంలో మేడ్చల్లో మహా గర్జన సభ

### కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోను అమలు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి డిమాండ్.



**పోచారం జులై 11 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం, పోచారం మున్సిపాలిటీ లోని అన్నోజిగూడ ఆర్ జి కే వికలాంగుల కాలనీలో వికలాంగుల పోరాట సమితి వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా అట్టడుగు వర్గాలైన వికలాంగులకు అనేక రకాల పింఛన్ దారులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తీర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తప్పించుకుని తిరుగుతుందని ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఉద్దేశంతో ఈనెల 16న మేడ్చల్ జిల్లాలో పెద్ద ఎత్తున భారీ బహిరంగ సభ విహెచ్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని అన్నోజిగూడ వికలాంగుల ప్రెస్ మీట్ లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మరియు మేడ్చల్ జిల్లా ఇన్చార్జి మొరిగాడి నరసింహ గౌడ్ మాట్లాడడం జరిగింది. ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ రూ.6000 లకు ఇతర ఆసరా పెన్షన్లు నాలుగు వేల రూపాయలకు తీవ్ర వైకల్యం వికలాంగులకు రూ. 15000 లు వెంటనే ఇవ్వాలి. హామీ ఇచ్చిన తేదీ నుంచి బకాయిలతో సహ చెల్లించాలి. ఏఐ సి సి ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ ఆర్డినెన్స్ ఆదేశాలు జారీ చేయాలి. వికలాంగుల హక్కుల చట్టం 2016 ను సమాధానం వెంటనే స్వతంత్ర కమిషన్ రాష్ట్ర సలహా సంఘం జిల్లా కమిటీని వెంటనే నియమించాలి. ఎన్నికల హామీ ప్రకారం అన్ని రకాల ఆర్టీసీ బస్సులలో ఉచిత రామాయణ సౌకర్యం కల్పించాలి. తీవ్ర వైకల్యం గల వ్యక్తులకు పునరావాస సదనాలు ఏర్పాటు చేయాలి వికలాంగులకు ప్రత్యేక ఆసుపత్రి శిక్షణ ఉత్పత్తి సతనాలు ఏర్పాటు చేయాలి. మనోవికాస కేంద్రాలను ప్రతి మండలంలో ఏర్పాటు చేసి సిబ్బందికి హెచ్ఆర్ పాలసీ వర్తింపజేయాలి. వికలాంగుల చట్టం సెక్షన్ 92 ప్రకారం వికలాంగులకు పోలీసు న్యాయ ఇతర సంబంధిత శాఖల నుండి ప్రత్యేక రక్షణ సదుపాయాలు ఎస్సీ ఎస్టీల మాదిగ వికలాంగులు గుర్తింప చేయాలి. అన్ని ప్రభుత్వ కమిషన్లలో బోర్డులలో నామినేటెడ్ హొదాలో అనుభవిజ్ఞులైన వికలాంగులకు సభ్యులుగా నియమించాలి. కాంటాక్ట్ అవుట్సోర్సు వికలాంగు ఉద్యోగులనూ పర్మినెంట్ చేయాలి. సదనలో ఉన్న వికలాంగులకు ప్రత్యేక ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం అన్ని ప్రభుత్వ ప్రజా భవనాలు ప్రదేశాలు లో రాంపులు ఏర్పాటు చేయాలి. వికలాంగులకు సివిల్ కాంట్రాక్టర్లలో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలి. కాంగ్రెస్ మేనిఫెస్టో లోని ఇట్టి ప్రధాన డిమాండ్ల ఫంక్షన్ మీ అమలు చేయాలని మేడ్చల్ జిల్లాలో ఈనెల 16న భారీ ఎత్తున బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని అని అన్నారు.

ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ రంగారెడ్డి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మోరిగాడీ నరసింహ గౌడ్, మొక్క ఉపేందర్ గౌడ్, మైస మైసయ్య, ఇప్పల బాల నరసయ్య, అంజయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**ఘట్కేసర్ జూలై 11(నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో శుక్రవారం (12.07.25) ఘట్కేసర్ ఏ ఈ యశ్వంత్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 13.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఔషాపూర్ విలేజ్. ఉదయం11.00 నుండి 11.30 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, బాలాజీ నగర్. మధ్యాహ్నం 14.00 నుండి 17.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, హెచ్పీసీఎల్, వి బి ఐ టి. పోచారం మున్సిపల్ పరిధిలో శుక్రవారం(12.07.25) పోచారం ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 1600 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, మినీ సింగపూర్, మోడీ బిల్డర్స్, నీలిమ హాస్పిటల్, వైభవ్ కాలనీ, పోచారం అగ్రికల్చర్ ఏరియా, ఇన్ఫోసిస్ హాస్టల్, సరినియా హిల్స్, శివాలయం టెంపుల్ ఇన్ పోచారం విలేజ్, పోచారం విలేజ్, అన్న నగర్, డాక్టర్స్ కాలనీ, విజయ్ సాయి ఎంక్లేవ్, రాజీవ్ సద్భావన ఏరియా ఆల్ బ్లాక్స్, జోడిమెట్ల, హిమగిరి కాలనీ మన్నని కాలనీ, అరుంధతి కాలనీ, వెంకట సాయి నగర్, స్వర్ణ గిరీ కాలనీ, చౌదర్ గూడా విలేజ్, వెంకటాద్రి టౌన్షిప్ ఫేస్ టు, సాయి నగర్. మధ్యాహ్నం 14.30 నుండి 1730 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, సప్తగిరి కాలనీ, రేవతి రైస్ మిల్, నారపల్లి వీకర్ సెక్షన్, ఏరియా నియర్ అంజనీ స్కూల్, డాక్టర్స్ కాలనీ, జోడిమెట్ల ఎక్స్ రోడ్, అశోక్ లేలాండ్ నియర్ బై, తాజా ఫుడ్స్ నియర్ బై.15.00 నుండి 15.30 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, సప్తగిరి కాలనీ, సత్తిరెడ్డి ఏజీఎల్ బావి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, సేజ్ స్కూల్ నియర్ బై, బాపూజీ నగర్ కాలనీ, సూర్యోదయ కాలనీ, ధరణి కాలనీ, సుదర్శన్ నగర్ కాలనీ. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

# బిఎల్ఓలు ప్రతి ఇంటిని సందర్శించి అర్హత కలిగిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

**నాగారం, నమస్తే హైదరాబాద్:(జులై 11)** బిఎల్ఓలు ప్రతి ఇంటిని సందర్శించి అర్హత కలిగిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బూత్ లెవల్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. బీఎల్వోలు ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలని, ఓటరు నమోదు కార్యక్రమంలో బీఎల్ఓలదే ప్రధాన పాత్ర అన్నారు. 18సంవత్సరాలు పైబడిన వారిని గుర్తించి ఓటు హక్కును నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కును కల్పించడం వల్ల ఓటర్లు సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకుంటారని అన్నారు. బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి అర్హత కలిగిన వారిని ఓటరుగా నమోదు చేయడంతోపాటు చనిపోయిన వారి పేర్లను విధిగా తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్



హరికిషోర్‌శర్మ, డీటీ షాహిన్‌బేగం, సీనియర్ అసిస్టెంట్ షఫీ, బీఎల్వోలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వందరోజుల వనమోత్సవం లో పాల్గొన్న ఘట్కేసర్ కమీషనర్ రాజేష్



**ఘట్కేసర్ జూలై 11 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఈ డబ్ల్యూ ఎస్ సర్కిల్లో 100 రోజుల కార్యక్రమంలో భాగంగా వనమహోత్సవం మరియు దోమల నివారణకు ఏ విధమైన చర్యలు తీసుకోవాలని కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ పి రాజేష్. రాజేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చెట్లు నాటి, చెట్లకు పెద్దగా పెరిగే వరకు సంరక్షించుకోవాలని తెలిపారు, చెట్ల పెంపకం ద్వారా గాలి, నీరు శుభ్రపడతాయి, ఉష్ణోగ్రత తగ్గిస్తుంది, వర్షాకాలం వచ్చినందున దోమలు తీవ్రత ఎక్కువ అయ్యే ప్రమాదం ఉంది గనుక వాటి నుండి జాగ్రత్త పడాలంటే ఇంటి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలి, అదేవిధంగా పాత టైర్లలో బకెట్లలో నీళ్లు నిలువ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులు, మేనేజర్ వేణుగోపాల్, ఏ ఈ రాకేష్, వార్డ్ ఆఫీసర్లు , బిల్ కలెక్టర్లు, మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరం : ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి** : పేదలకు అపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరమని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఎమ్మెల్యే సహకరించడంతో సీఎం సహాయ నిధి పథకం కింద మంజూరు అయిన రూ. 21,01,000/- ఇరవై ఒక లక్షల చెక్కును శుక్రవారం వివేకానందనగర్ లో ఎమ్మెల్యే కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూత అందిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, సంజీవ రెడ్డి, దొడ్ల రామకృష్ణ గౌడ్, పోతుల రాజేందర్ ,మారెళ్ళ శ్రీనివాస్, బ్రిక్ శ్రీనివాస్, పురెందర్ రెడ్డి, బలరాం యాదవ్, శ్రీధర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, బసంత్ రాజ్,అల్లం మహేష్,వెంకట్ నాయక్,సందీప్ రెడ్డి, శివ సాగర్,పింటు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సంజీవరెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించిన మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి



**నాగారం, నమస్తే హైదరాబాద్:(జులై 11)** మండల పరిధిలోని నాగారంబంగ్లా గ్రామానికి చెందిన రిటైర్డ్ హెడ్‌మాస్టర్ జినుగ సంజీవరెడ్డి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగధీశ్‌రెడ్డి మృతుడి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామార్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, గుండగాని అంబయ్య, దోమల బాలమల్లు, కన్నెబోయిన మల్లేష్, కూరం వెంకన్న, చిప్పలపల్లి చిరంజీవి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి** : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. వన మహోత్సవంలో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ లోని శిల్పా గార్డెన్స్ లో శేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రశాంతితో,చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శశిరేఖ తో, యూబీ డి అధికారులతో, స్థానిక అసోసియేషన్ సభ్యులతో కలిసి కార్పొరేటర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి శిల్పా గార్డెన్స్ లోని గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొని ప్లకార్డులతో ర్యాలీ చేపట్టారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, చెట్ల యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెంచేలా ప్రోత్సహిస్తూ ఈ వన మహోత్సవాన్ని చేపడుతున్నామని అన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని. ఈ కార్యక్రమంలో అర్బన్ బయో డైవర్సిటీ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ అమృత, మేనేజర్ యూసుఫ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, యూబీ డి సూపెర్వైసోర్ గోపాల్, శిల్పా గార్డెన్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ హరి కుమార్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గోపాల్, ట్రెజరర్ గణేష్, జాయింట్ సెక్రటరీ సురేంద్ర, మెంబర్స్ రామ్ కిషోర్, సురేష్, యూ.ర్ రావు, స్థానిక కాలనీవాసులు తదితరులు



పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసిన ఎస్సై సృజన్ కుమార్



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన తీగల వెంకన్న ఇసుక పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక కొడుతున్నాడని సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్సై సృజన్ కుమార్ వాగు దగ్గరికి వెళ్లి ట్రాక్టర్ పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి తీగల వెంకన్న పై కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై సృజన్ కుమార్ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రిపూట ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేస్తామని అన్నారు. వారితో పాటు కానిస్టేబుల్ యాకేష్, మహేందర్ పాల్గొన్నారు.

# లోకాయుక్త కోర్టును ఆశ్రయించిన ఉప్పల్ బగాయత్ అసోసియేషన్ సభ్యులు



**ఉప్పల్, జూలై 11 ( నమస్తే హైదరాబాద్ ):**
ఉప్పల్ భగాయత్ హెచ్ ఎండిఏ లేఔట్ లోని పలు సమస్యలపై అదేవిధంగా రైతుల దగ్గర నుంచి భూమి సేకరించి లేఔట్ చేసే సమయంలో ప్రజల సౌకర్యార్థం పలు సౌకర్యాలను కల్పిస్తామని హెచ్ఎండిఏ వారు హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం లేఔట్ చేసి పట్టాదారులకు ప్లాట్లు కేటాయించి మిగిలిన ప్లాట్లను హెచ్ఎండిఏ వేలం ద్వారా వేలకోట్లు సంపాదించుకొని సౌకర్యాలను కల్పించకుండా ఇచ్చిన హామీలను విస్మరించారు.భగాయత్ లో నివసిస్తున్న ప్రజలకు కనీస అవసరాలు తీర్చకుండా కల్పిస్తామన్న సౌకర్యాలు కల్పించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న హెచ్ఎండిఏ వారికి ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సమస్యల గురించి, సౌకర్యాల గురించి ఎన్నిసార్లు మొర పెట్టుకున్న పట్టించుకోకుండా హెచ్ఎండిఏ వారు లేఅవుట్ ఫైల్ ను జిహెచ్ఎంసి వారికి అప్పగించడం జరిగిందని లేఅవుట్లో ఏ సమస్యలు ఉన్నా మీరు జిహెచ్ఎంసి వారిని సంప్రదించాలని హెచ్ఎండిఏ వారు చెప్పడం జరిగింది.
అదేవిధంగా అసోసియేషన్ వారు పలుసార్లు జిహెచ్ఎంసి వారిని సంప్రదించగా వారు మాకు సంబంధం లేదు మా దగ్గర నిధులు లేవని నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తూ భగాయత్ వాసుల ఇబ్బందులను పట్టించుకోని పరిస్థితి. కానీ జిహెచ్ఎంసి వారేమో లేఔట్ లో కొత్తగా ఇల్లు నిర్మించుకునే వారి దగ్గర నుంచి హౌస్ పర్మిషన్ టాక్స్ రూపంలో లక్షల రూపాయల పన్ను వసూలు చేస్తున్నారు.ఈ విధంగా ప్లాట్ల అమ్ముకొని హెచ్ఎండి వారు కోట్లు సంపాదించుకున్నారు జిహెచ్ఎంసి వారేమో 5.5 కోట్లు టాక్స్ ల రూపంలో, సుమారు 2 కోట్ల రూపాయలు హౌస్ పర్మిషన్ రూపంలో సంపాదించుకుంటున్నారు. కానీ సమస్యలు, సౌకర్యాల దగ్గరకు వచ్చేసరికి ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు వ్యవహరిస్తుండడం ఆశ్చర్యానికి గురవుతున్న సందర్భంలో కొంతమంది న్యాయ నిపుణుల సూచనల మేరకు ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పడినప్పటి నుంచి అసోసియేషన్ వారు హెచ్ఎండిఏ వారికి అదేవిధంగా జిహెచ్ఎంసి వారికి విన్నవించుకున్న పలు వినతి పత్రాలు అదేవిధంగా పలు నిరసన కార్యక్రమాలను లిఖితపూర్వక వాంగ్మూలం ద్వారా హెచ్ఎండిఏ మరియు జిహెచ్ఎంసిని జతచేస్తూ లోకాయుక్తలో గత సంవత్సరం 2024లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఆ ఫిర్యాదుతో కేసు నంబర్1630/24/%దీ%1 క్రింద మొదటి వాయిదాలో 29/4/2025 న జిహెచ్ఎంసి వారికి లోకాయుక్త కోర్టు వారు నోటీసులు జారీ చేయడం జరిగింది.దానికి అనుగుణంగా జిహెచ్ఎంసి వారు 429 ఎకరాల లేఅవుట్ కు నామమాత్రపు పారిశుద్ధ్య కార్మికులను నియమించి రోడ్లను శుభ్రపరచడం గమనార్హం.
అదేవిధంగా శుక్రవారం రెండో వాయిదాకు అసోసియేషన్ వారిని స్వయంగా లోకాయుక్త కోర్టులో హాజరై వారి సమస్యలను వివరించాలని ఆదేశించిన సందర్భంలో అసోసియేషన్ వారు లోకాయుక్త కోర్టులో హెచ్ఎండిఏ కల్పిస్తామన్న సౌకర్యాలను అదేవిధంగా భగాయత్ వాసులు ఎదుర్కొంటున్నటువంటి అనేక తీవ్ర సమస్యలను వివర్ణాత్మకంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి, సభ్యులు వక్కంటి శ్రీనివాసరావు , సంగమేశ్వర్ రెడ్డి , చంద్రశేఖర్ రెడ్డి , గిరి రామకృష్ణ , సుభాన్ రెడ్డి , బంగ్లా శ్రీనివాస్ రెడ్డి , శ్రీహరి , నరేంద్ర చౌదరి ,చిరంజీవి, కొత్త అంజి రెడ్డి , వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఎన్నిక



**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి ( నమస్తే హైదరాబాద్ ప్రతినిధి) :** తిరుమలగిరి మున్సిపాలిటీ ఎక్స్ రోడ్ నూతన నాయి బ్రాహ్మణ సేవా సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మున్సిపాలిటీ ఎక్స్ రోడ్ నాయి బ్రాహ్మణ అధ్యక్షునిగా జనగాం అనిల్ చంద్ర ,ఉపాధ్యక్షుడిగా జంపాల నరేష్ ,కార్యదర్శి గా జంపాల నగేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం ఎదుగుదల కోసం కృషి చేస్తామని అలాగే మా ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేవనూరు గ్రామంలో ఘనంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు ..

**ధర్మసాగర్ జులై 11 నమస్తే హైదరాబాద్** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూరు గ్రామం శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో మన ప్రియతమ నేత రైతుబంధవుడు, సోడశపల్లి వాస్తవ్యుడు వరంగల్ జిల్లా ముద్దు బిడ్డ జనగామ నియోజకవర్గ ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి 62 జన్మదినం సందర్భంగా ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు మాజీ %దీ=వా% మండల పార్టీ అధ్యక్షులు గుడిపెనుక దేవేందర్ మరియు వారి అభిమానులు.. ఈ కార్యక్రమంలో అంబటి విష్ణువర్ధన్ రాజు నాగరాజు రాజు సందీప్ భరత్ కిట్టు శశి వంశీ పవన్ రాజు యువకులు పెద్ద ఎతున్న పాల్గొన్న ప్రజలు కార్యకర్తలు...

# సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నాం

**తుంగతుర్తి నియోజకవర్గం ను ఎవరు ఊహించని విధంగా అభివృద్ధి చేస్తా...**

**స్వతంత్ర భారతదేశం లో సన్న బియ్యం పంపిణిని మించిన సంక్షేమ పథకం లేదు.**

**జూలై 14 న మధ్యాహ్నం 3:00 గంటలకి జరిగే**

**నూతన రేషన్ కార్డుల పంపిణి ప్రారంభోత్సవ కార్యక్రమం కి వేలాదిగా తరలిరావాలి.....**

**రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**పేదవారికి సంక్షేమ పథకాలు అందించటమే ప్రభుత్వ ధ్యేయం.....**

**తిరుమలగిరిలో జూలై 14 న జరిగే సభని అందరం కలిసి విజయవంతం చేయాలి.....**

**రాష్ట్ర ఎస్ సి, ఎస్ టి, మైనార్టీ సంక్షేమ శాఖ, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి**

**అడ్లూరు లక్ష్మణ్ కుమార్**



**తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్):** ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తుందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం తిరిమలగిరి నందు జూలై 14 న సి ఎం చేతుల మీదుగా నూతన రేషన్ కార్డులు పంపిణి ప్రారంభోత్సవవం చేసే సభ పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, తుంగతుర్తి ఎ మ్మెల్యే మందుల సామెల్, ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి,ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లురు లక్ష్మణ్ కుమార్ లతో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి యన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, సన్నాహక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్బంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత 100 సంవత్సరాలలో భారతదేశం లోని ఏ రాష్ట్రము చేయని బి సి కులగణన 1.04 లక్షల ఎన్యూమరేటర్ల ద్వారా సేకరించి విజయవంతం చేశామని ఇచ్చిన మాట ప్రకారం కులగణన చేసి, బి సి లకి స్థానిక సంస్థ ఎన్నికలలో 42 శాతం అమలు కొరకు చట్టం తెచ్చామని,జూలై 10 న నిర్వహించిన క్యాబినెట్ సమావేశం లో బి సి లకి 42 శాతం స్థానిక సంస్థ ఎన్నికల్లో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. అలాగే ప్రజల కోరిక మేరకు ఎస్ సి వర్గీకరణ చేశామని బి సి కులగణన,ఎస్ సి వర్గీకరణ అనే రెండు క్యాబినెట్ సబ్ కమిటిలకి చైర్మన్ గా నేనే వ్యహరించానని తెలిపారు.

జూలై 14 న 5 లక్షల కార్డులు నూతనంగా ఇవ్వబోతున్నామని, అదనంగా కుటుంబ సభ్యులని రేషన్ కార్డులలో చేర్చుతున్నామని

13000 కోట్ల రూపాయలు ద్వారా 3.10 కోట్ల మందికి 6 కేజీల సన్నబియ్యం ఉచితంగా ఇచ్చి 95 లక్షల కుటుంబాలకి చెందిన పేదవారికి కడుపు నిండా అన్నం పెట్టి ఆకలి తీర్చటం,అర్హులందరికీ రేషన్ కార్డుల ఇవ్వటం అనేవి నాకు చాలా సంతోషం, సంతృప్తి ని ఇచ్చాయని ఇలాంటి పేదవారికి ఆహార భద్రత కల్పించే సంక్షేమ పథకాలు స్వతంత్ర భారత దేశంలోనే లేవని తెలిపారు.గత పాలకులు ఉప ఎన్నికలు ఉన్నప్పుడే రేషన్ కార్డులు ఇచ్చారని కానీ మేము అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని, రేషన్ కార్డులు జారీ నిరంతర ప్రక్రియ అని తెలిపారు.సన్న బియ్యం ద్వారా పేదల ఆకలి తీర్చేందుకు రైతులకి 500 బినస్ ఇచ్చి, మిలర్ల ద్వారా మర ఆడించి సన్న బియ్యం సేకరిస్తున్నామని గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యం దుర్వినియోగం అయ్యాయని తెలిపారు.

ఖరీఫ్, రబీ సీజనలలో 281 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండించిభారతదేశం లోనే తెలంగాణ అగ్రగామిగా నిల్చిందని యాసంగి సీజన్ లో చివరి గింజ వరకు 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని అన్నారు. ధాన్యం సేకరణ,సన్న బియ్యం పంపిణి,రేషన్ కార్డులు జారీ లాంటివి ప్రజలకి ఇచ్చి గ్రామీణ రైతులు బాగుండాలని తెలంగాణ సస్యాశ్యామలం అయ్యేలా ఈ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.

జూలై 14 న వీరులు పుట్టిన పోరాటాల గడ్డ తుంగతుర్తి గడ్డ నుండి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు చేతులు మీదుగా రాష్ట్ర వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణి చేసే బహిరంగ సభకి వేలాదిగా ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు.

తుంగతుర్తి నియోజవర్గం బి యన్ ఆర్ లాంటి గొప్ప వీరులు జన్మించిన గడ్డ అని, తెలంగాణ సాయుధ పోరాటం లో భూమి, నీరు కోసం పోరాడిన వీరులెందరో పోరాడినారని అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని మీ ఎ మ్మెల్యే మందుల సామెల్ ప్రతి రోజు రోడ్లు, ఇంటిగ్రేటెడ్ స్కూల్, కాలేజీ లు, నీటి పారుదల ప్రాజెక్ట్ లు కొరకు నిరంతరం కృషి చేస్తున్నాడని గతంలో ఎన్నడూ లేని విధంగా కనివిని రీతిలో తుంగతుర్తి అభివృద్ధి చేసేందుకు నా వంతు సహాయం తప్పకుండ ఉంటుందని ఈ సందర్బంగా మంత్రి తెలిపారు.

తదుపరి ఇంచార్జి మంత్రి అడ్లురు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత పాలకులు పేదల సంక్షేమం కోసం ఎ పథకం చేయలేదని, పేదవారికి నూతన రేషన్ కార్డులు ఇవ్వలేదని అన్నారు. కానీ ప్రజా ప్రభుత్వం వచ్చినప్పటి నుండి పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందని జూలై 14 న మధ్యాహ్నం 3:00 గంటలకి జరిగే నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని అందరు సమన్వయము చేసుకుంటూ ఎవరు ఊహించని విధంగా విజయవంతం చేయాలని సూచించారు.

ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ బి సి లకి 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు తెలుపుతూ జూలై 14 న నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమానికి 9 మండలాలు, 2 మున్సిపాల్టీలు,154 గ్రామ పంచాయతీలనుండి 70,000 మంది తరలివచ్చి సభ ని విజయవంతం చేయాలని తెలిపారు.

ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ భారత దేశం లో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు తెలంగాణ లో అమలు జరుగుతుందని తెలిపారు. కృష్ణ, గోదావరి జలాలు గురించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిపిటి ద్వారా వివరించి గత పాలకుల వల్ల తెలంగాణ ప్రజలకి అర్థం అయ్యేలా వివరించారాని అన్నారు. ఆనకట్టలు అనగానే కాటన్ దొర, కే ఎల్ ఆర్ పేర్లు గుర్తు వచ్చినట్టు పెట్టినట్టు ఎత్తి పోతల పథకాలు అనగానే రాబోయే రోజుల్లో ఉత్తమ్ కుమార్ రెడ్డి పేరు గుర్తు ఉండేలా నిర్మిస్తున్నారని అన్నారు.

ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతం చేయాలని తెలిపారు.

రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్ మాట్లాడుతూ నాడు దేశ రక్షకుడిగా,తెలంగాణ సంరక్షడిగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిరంతరం పని చేస్తున్నాడని ఈ ప్రాంత కన్న బిడ్డగా పేదవారు ఆకలితో ఇబ్బంది పడుతున్నారని సన్నబియ్యం పంపిణి హుజూర్నగర్ నుండి రేషన్ కార్డుల తిరుమలగిరి నుండి ప్రారంభిస్తునందుకు మంత్రికి ధన్యవాదములు తెలిపారు.

ఈ సమావేశం లో జిల్లా ఎస్పి కే నరసింహ, అదనపు కలెక్టర్ పి రాంబాబు, డిఆర్డీఓ వివి అప్పారావు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, డియస్ఒ మెహన్ బాబు, ఆర్డీఓ వేణు మాధవరావు, తహసీల్దార్ హరి ప్రసాద్, అధికారులు, ప్రజా ప్రతినిధులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గురు వందనం అవార్డుకు సాగంటి మంజుల ఎంపిక



**హనుమకొండ, జూలై 11 (నమస్తే హైదరాబాద్)** గురు పౌర్ణమి సందర్భంగా పలు రంగాల్లో గురు స్థానం లోఉన్న ప్రముఖ వ్యక్తులకు ఈ నెల 12 వ తేదీ తెలంగాణ సారస్వత పరిషత్తు హైదరాబాద్ లో సృజన ఆర్ట్ క్రియేషన్స్ కల్చరల్ సోషల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గురు వందనం అవార్డ్స్ 2025 అందించనున్నారు. ఈ అవార్డు కు హనుమకొండ గోపాలపురానికి చెందిన సామాజిక వేత్త, ఎల్ బి విద్యా కళాశాల అధ్యాపకురాలు, సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షురాలు అయిన డా.సాగంటి మంజులకు ఎంపిక చేశారు. అధ్యాపక వృత్తిలో ఉపాధ్యాయులను తయారు చేస్తూ, సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ ద్వారా ఎంతో మంది చిన్నారులకు చిత్ర కళలో శిక్షణ ఇస్తూ, డ్రాయింగ్ లోయర్, హయ్యర్ అభ్యర్థులకు మెళకువలు నేర్పిస్తూ, తన సంస్థ ద్వారా పేద విద్యార్థులకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తూ, చిత్ర కళతో పాటు అధ్యాపక వృత్తిలో కొనసాగుతూ ముందుకు సాగుతున్న సాగంటి మంజుల కు ఈ అవార్డ్ ఇవ్వడం తమ సంస్థ కు గర్వకారణం అని సంస్థ అధ్యక్షులు రాజేష్ తెలిపారు.. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ మంచి సమాజాన్ని తయారు చేసే ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చే వృత్తిలో తను పని చేయడం చాలా తృప్తిగా ఉందని, అలాగే తనకు ఇష్టమైన చిత్ర కళను నలుగురికి పంచడం తన అదృష్టం అని తనలోని గురువుని గుర్తించి అవార్డు ఇవ్వనున్న నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రముఖ చిత్ర కారులు, కవులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సామాజిక వేత్తలు మంజులకు శుభాకాంక్షలు తెలిపారు.

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్



**ఉప్పల్, జూలై 11 ( నమస్తే హైదరాబాద్):** రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని హబ్సిగూడ కార్పోరేటర్ కక్కిరేణి చేతన హరీష్ అధికారులకు సూచించారు.

డివిజన్లోని మధురానగర్ లో జరుగుతున్న సిసి రోడ్డు పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అధికారులతో కలిసి కామాక్షి పురం ప్రధాన రహదారిలో సిసి రోడ్డు పైన ఏర్పడ్డ గుంతలను పూడ్చి వెయించారు. రాబోయే బోనాలు, వినాయక చవితి పండుగలను దృష్టిలో పెట్టుకొని రోడ్లను బాగు చేయాలని ఆమె అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎస్.ఈ. అశోక్ రెడ్డి,ఈ.ఈ. హరిలాల్, ఏ.ఈ. సాయికిరణ్, డి ఈ. నాగమణి, బిజెపి సీనియర్ నాయకులు సంజయ్ పటేల్, రవి, లింగం, సంగప్ప తదితరులు పాల్గొన్నారు.

# దేవనూరు గ్రామంలో ఘనంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు ..



**ధర్మసాగర్ జులై 11 నమస్తే హైదరాబాద్** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూరు గ్రామం శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో మన ప్రియతమ నేత రైతుబంధవుడు, సోడశపల్లి వాస్తవ్యుడు వరంగల్ జిల్లా ముద్దు బిడ్డ జనగామ నియోజకవర్గ



ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి 62 జన్మదినం సందర్భంగా ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు మాజీ %దీ=వా% మండల పార్టీ అధ్యక్షులు గుడివెనుక దేవేందర్ మరియు వారి అభిమానులు.. ఈ కార్యక్రమంలో అంబటి విష్ణువర్ధన్ రాజు నాగరాజు రాజు సందీప్ భరత్ కిట్టు శశి వంశీ పవన్ రాజు యువకులు పెద్ద ఎతున్న పాల్గొన్న ప్రజలు కార్యకర్తలు...

# మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం



**హైదరాబాద్, జూలై 11 ( నమస్తే హైదరాబాద్ ):** కొంపల్లి ఎస్ ఎం ఆర్ గార్డెన్స్ లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగ్గి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ఎమ్.ఎల్. సి బస్వరాజు సారయ్య, బడంగ్ పేట్ మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి, కో - ఆర్డినేటర్స్ మిథున్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో



ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యేలు మలిపెద్ది సుధీర్ రెడ్డి, కూన శ్రీశైలం గౌడ్, నియోజకవర్గ ఇంచార్జులు వజ్రేష్ యాదవ్, బండి రమేష్ ,కోలన్ హనుమంత్ రెడ్డి ,మాజీ టీపీసీసి ప్రధానకార్యదర్శి నర్సారెడ్డి బూపతి రెడ్డి,గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి రోడ్ సేఫ్టీ డ్రైవ్ ని చిల్కానగర్ డివిజన్ లో ప్రారంభించిన ఎస్ ఈ అశోక్ రెడ్డి

**ఉప్పల్, జూలై 11 ( నమస్తే హైదరాబాద్ ):**జిహెచ్ఎంసి రోడ్ సేఫ్టీ డ్రైవ్ ని చిల్కానగర్ డివిజన్లోని రాఘవేంద్ర నగర్ కాలనీలో శుక్రవారం జిహెచ్ఎంసి ఎస్ ఈ. అశోక్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎస్సీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ నేటి నుండి ప్రతి డివిజన్లో రోడ్ సేఫ్టీ డ్రైవ్ ని ప్రారంభించామని అదేవిధంగా చిల్కానగర్ డివిజన్లో కూడా ప్రారంభించడం జరిగిందని, రోడ్ సేఫ్టీ డ్రైవ్ లో డివిజన్లోని పాత హెూల్స్ ని (రోడ్ల పైన గుంటలుగా మారిన) రోడ్లని స్పెషల్ టీం ను ఏర్పాటు చేస్తూ డివిజన్లోని అన్ని రోడ్లను సిమెంట్ కాంక్రీట్ తో ప్యాచ్ వర్క్స్ చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వారితోపాటు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, పలు కాలనీల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, వికాస్, రోషి రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, మనోజ్, మాణిక్ ప్రభు, సతీష్, కోకొండ జగన్, రామాంజనేయులు, మధుసూదన్ రాజ్, జిల్లాల ప్రవీణ్, శ్యామ్, బంటి గౌడ్, ఉప్పల్ సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈ ఈ. హరిలాల్, డి ఈ. వెన్నెల్ గౌడ్, ఏ ఈ. రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ తదితరులు పాల్గొన్నారు.



## రామంతపూర్ డివిజన్‌లో రోడ్ సేఫ్టీ డ్రైవ్ లో భాగంగా రోడ్ల ప్యాచ్ వర్క్ పనులు ప్రారంభం



**ఉప్పల్, జూలై 11 ( నమస్తే హైదరాబాద్ ):**రానున్న బోనాల పండుగ, వినాయక చవితి పండుగల దృష్టిలో ఉంచుకొని రామంతపూర్ డివిజన్‌లో రోడ్ సేఫ్టీ డ్రైవ్ లో భాగంగా ప్రధాన రహదారులు, దేవాలయాల వద్ద సిసి రోడ్ మరియు బిటి రోడ్లపై ప్యాచ్ వర్క్ పనులు ప్రారంభమయ్యాయి. అలాగే, లింక్ రోడ్ల జాయింటింగ్ ఉన్న ప్రదేశాలలో కూడా పునరుద్ధరణ పనులు చేపడుతున్నారు.

ఈ కార్యక్రమం పండుగ సందర్భాలలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు తీసుకుంటున్న ముందస్తు చర్యలలో భాగంగా ఆయా పనులను చేపడుతున్నారు .

ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు మాట్లాడుతూ పండుగల సందర్భంగా డివిజన్ ప్రజలకు వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ముందుగానే అవసరమైన అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ. అశోక్ రెడ్డి , ఈ. ఈ. హరిలాల్,డి.ఇ. నాగమణి ,ఎ.ఇ. సాయి కిరణ్ ,వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్ ,బీజేపీ నాయకులు వేముల తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ మాస బోనాలకు సౌకర్యాలు కల్పించండి

### -జోనల్ కమిషనర్ ను కోరిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, జూలై 11 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ డివిజన్ జరగబోయే శ్రావణ మాస బోనాలకు కావాల్సిన ఏర్పాట్లను చేయాలని కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి కోరారు. రజితపరమేశ్వర్ రెడ్డి శుక్రవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను కలిసి శ్రావణ మాస బోనాలకు కల్పించాల్సిన సౌకర్యాలను గురించి వినతి పత్రం అందజేశారు.ఉప్పల్ లో శ్రావణ మాస బోనాలకు ప్రత్యేకత ఉందని ఈ సందర్భంగా రజితపరమేశ్వర్ రెడ్డి జడ్సీకి వివరించారు. నగరంలో ఆషాఢ మాసంలో బోనాలను నిర్వహిస్తే ఉప్పల్ శ్రావణ మాసంలో బోనాలు జరుగుతాయన్నారు. బోనాలను పురస్కరించుకొని అన్ని ఆలయాల వద్ద పారిశుద్ధ్యం, విద్యుత్ లైట్లు, తాగునీరు, ఇతర సౌకర్యాలను కల్పించాలని కోరారు. భక్తులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయిస్తామని జడ్సీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి,కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి పాల్గొన్నారు.

## స్నేహపురి కాలనీ మినీ పార్కులో ఓపెన్ జిమ్ ను కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, జూలై 11 ( నమస్తే హైదరాబాద్ ):** నాచారం డివిజన్ పరిధిలోని స్నేహపురి కాలనీ మినీ పార్కులో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు.

వ్యాయామం చేసిన తర్వాత కూర్చోవడానికి కార్పొరేటర్ సొంత ఖర్చుతో 3 బెంచీలను ఏర్పాటు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని పార్కులను ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కార్పొరేటర్ శాంతి సాజన్ శేఖర్ మాట్లాడుతూ డివిజన్లోని అవసరమైన ప్రాంతాల్లో ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో

అడ్వైజర్ డాక్టర్ కె జె ఎన్ రెడ్డి,

ప్రెసిడెంట్ ఎం.భూపాల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఎం. యాదవ రెడ్డి, కోశాధికారి వెంకటస్వామి,

జైంట్ సెక్రెటరీ పాటిల్, సభ్యులు వేణుగోపాల్ , జ్ఞాన స్వరూప్ రెడ్డి , నరసింహారెడ్డి , రత్నాకర్, రమేష్, శ్రీనివాస్, వెంకట్ నారాయణ, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లను స్వాగతిస్తూ జన సమితి సంబరాలు

**హైదరాబాద్, జూలై 11 ( నమస్తే హైదరాబాద్ ):** రాష్ట్ర ప్రభుత్వము స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య అన్నారు. గాంధీనగర్ డివిజన్ జన సమితి అధ్యక్షుడు గుండెబోయిన రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో అరుంధతి నగర్ బస్తీలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరసయ్య మహనీయులైన పూలే, అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం 32 శాతం ఉన్న రిజర్వేషన్లను 18 శాతానికి తగ్గిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలలో బీసీలకు 42% చేసిందని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం అని, ఈ నిర్ణయంతో తెలంగాణలో సామాజిక విప్లవం రావడానికి నాంది పనికిందని అభిప్రాయపడ్డారు. బీసీలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందడానికి ద హోదా పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జన సమితి నాయకులు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ తెలంగాణ జన సమితి కన్వీనర్ మెరుగు శ్రీనివాస్ యాదవ్, నగర ఉపాధ్యక్షుడు పునిరెడ్డి జైపాల్ రెడ్డి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటయ్య, కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు అజయ్ గౌడ్, అడిగిమెట్ డివిజన్ అధ్యక్షుడు కాకునూరి సుధాకర్, నాయకులు సత్యనారాయణ ,రాజు, శ్రీకాంత్, బస్తి మహిళలు తదితరులు పాల్గొన్నారు

## బస్తీ బాటలో తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికై నిరంతరం కృషి : నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్, జూలై 11( నమస్తే హైదరాబాద్ ):** తమ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "బస్తీ బాట" కార్యక్రమం లో ప్రజల దగ్గరనుండి తెలుసుకున్న సమస్యలకోసం నిరంతరం కృషి చేస్తున్నామని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ తెలియజేశారు. శుక్రవారం ఉదయం పఠాన్ బస్తీలో మరొకసారి పర్యటించి మంచినీటి సమస్య పరిష్కారానికై అధికారులతో మాట్లాడడం జరిగింది. పఠాన్ బస్తీలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని జలమండలి అధికారులకు దృష్టికి తీసుకెళ్లినట్లు నెమలి అనిల్ కుమార్ తెలిపారు. అవసరమైతే నూతన మంచినీటి పైపు లైన్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరగా వారు సానుకూలంగా స్పందించినట్లు ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి టి.శ్రీకాంత్ రెడ్డి ,సంయుక్త కార్యదర్శి వి.శ్రీనివాస్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేష్ గౌడ్ ,అన్వర్ ,వెంకట్ ,ఇబ్రహీం,ఇస్రాత్ బనో, స్థానికులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, జూలై 11 నమస్తే హైదరాబాద్ :** పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ

ఎమ్మార్పీఎస్ సంస్థను స్థాపించి సామాజిక న్యాయం కోసం,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సుదీర్ఘ కాలంగా అలుపెరగని పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ కృషి అభినందనీయం అభినందనీయమని పేర్కొంటూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు సాయి జన్ శేఖర్, గంధం నాగేశ్వరరావు, నేమూరి మహేష్ గౌడ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యం అన్విక్ష గౌడ్ జన్మదిన వేడుకలు ..






**తిరుమలగిరి,జూలై 11 (నమస్తే హైదరాబాద్):** తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామానికి చెందిన ముత్యం మానస అనిల్ కుమార్ గౌడ్ ల కుమార్తె అన్విక్ష గౌడ్ మొదటి పుట్టినరోజు సందర్భంగా తిరుమలగిరి మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో కుటుంబ సభ్యులు ముత్యం రమ యాకయ్య గౌడ్ , తీగల ఇందిర యాకయ్య గౌడ్ మరియు బంధుమిత్రుల ప్రేమ అనురాగాల మధ్య జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు నమస్తే హైదరాబాద్ దినపత్రిక ఎడిటర్ గొడిశాల సోమయ్య గౌడ్ కుటుంబ సభ్యులతో హాజరై అన్విక్ష గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఇలాంటి మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు హర్షణీయం

**నమస్తే హైదరాబాద్ :** జగిత్యాల, జూలై 11 స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మోతే రోడ్డులో కార్యాలయంలో ఎమ్మెల్యే సంజయ్‌కు మార్ ఆధ్వర్యంలో కార్యకర్తలు మిఠాయి పంపిణీ జరిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సంజయ్‌కు మార్ మాట్లాడారు. రాష్ట్రంలో అమలులో ఉన్న పంచా యతీరాజ్ చట్టం-2018ను సంవరించి, ఆర్డినెన్స్‌ను తేవడం ద్వారా ఈ రిజర్వేషన్లను వర్తింపజేయడానికి మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని అన్నివర్గాలు హర్షిస్తున్నాయన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లతో స్థానికసంస్థల ఎన్నికలకు వెళ్లడా నికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని స్పష్టం చేశారు. సమావేశంలో జగిత్యాల, రాయికల్ మున్సిపల్ మాజీ చైర్మన్లు గిరి నాగ భూషణం, మోర హన్మాండ్లు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తోనే సామాజిక న్యాయం

## ఎమ్మెల్యే సమక్షంలో చేరికలు



**నమస్తే హైదరాబాద్ :** పోకూరి మాల్యాద్రి, మండలంలోని చుండి పంచాయతీ కాకర్ల పాలెం గ్రామానికి చెందిన బెజవాడ పురుషోత్తం, అమృతమ్మ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరారు.ఆయన వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ నియోజకవర్గం లో ఎమ్మెల్యే నాగేశ్వరరావు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమాన్ని చూసి పార్టీలో చేరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నల్లబోతుల అంకయ్య బోడ రమణయ్య నల్లబోతుల కొండలరావు తది తరులు నాయకులు పాల్గొన్నారు.

## పరిసరాలనుపరిశుభ్రంగా ఉంచుకోవాలి..

## ఏం ఎల్ ఏ ఇంటూరినాగేశ్వరరావు



**నమస్తే హైదరాబాద్ :** పట్టణంలోని ఓ వి రోడ్ లో ఉన్న బాలుర బీసీ వసతి గృహాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన దినసరి ఆహార పట్టికను పరిశీలించారు. హాస్టల్ లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే అంశంపై విద్యార్థులతో సుదీర్ఘంగా చర్చించారు. విద్యార్థులు చక్కగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఆయన తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగాఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ,బెజవాడ ప్రసాద్ ,రఫీ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో ప్రజా దర్బార్




**నమస్తే హైదరాబాద్ :** వినుకొండ పట్టణంలో ప్రభుత్వ చీఫ్ విప్ గారి కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లిముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీజివి ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జివి ఆంజనేయులు ప్రజల నుండి వినతులు స్వీకరించి, వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా చీఫ్ విప్ వ్వారి కి తెలియజేయడంతో, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. లిప్రజా దర్బార్‌కు ప్రజల నుండి విశేష స్పందన లభించింది పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు పాల్గొన్నారు.

## ఆడుకుంటున్న చిన్నారిపై కుక్కల గుంపు దాడి! కన్నీళ్లు పెట్టించే ఘటన

వీధి కుక్కలకు పసిపిల్లలు బలవుతున్నారు. కుక్కలకు వ్యాక్సిన్ వేయకపోవడం, ఆసుపత్రులలో సరైన చికిత్స అందుబాటులో లేకపోవడంతో కుక్కల దాడిలో పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం కైప ఎస్సీ కాలనీలో కుక్కల దాడిలో కిందపడి చిన్నారి మృతితో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన జయరాముడు, రామేశ్వరి దంపతుల కూతురు మధుప్రియ (4 సంవత్సరాల) పై వీధి కుక్కలు గుంపు దాడి చేశాయి. వెంటనే గమనించిన స్థానికులు కుక్కలను తరిమి పాపను రక్షించారు. అప్పటికే సృహ కోల్పోయిన పాపను బనగానపల్లె ఏరియా ఆసుపత్రికి తరలించారు.

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పాప మృతి చెందింది. బాధితురాలి బంధువులు మీడియాతో మాట్లాడుతూ%ొ% గ్రామంలోని ఎస్సీ కాలనీలో వీధి కుక్కల స్వైర విహారం వల్ల భయాందోళనకు గురవుతున్నామన్నారు. నంద్యాల, బనగానపల్లె వైపు వెళ్లే ద్విచక్ర వాహనాలపై కుక్కలు దాడికి చేస్తున్నాయన్నారు. మృతి చెందిన బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని, బాధిత కుటుంబం మరొకరికి ఇలాంటి కష్టం రాకుండా అధికారులు చూడాలని వేడుకుంటున్నారు. అదేవిధంగా ప్రధాన రహదారిపై ఉన్న స్కూల్ ఎదుట స్పీడ్ బ్రేకర్ లేకపోవడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అని ఆందోళన చెందుతున్నామని రహదారిపై స్పీడ్ బ్రేకర్లు వేయించాలని అధికారులను గ్రామస్తులు కోరుకుంటున్నారు

# బోనాలు నిర్వహించే ప్రతి ఆలయం వద్ద ఏర్పాట్లు

## ఉప్పల్ లో బోనాల చెక్కులను పంపిణీ చేసిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, జూలై 11 ( నమస్తే హైదరాబాద్ ):** బోనాలు చేసే ప్రతి ఆలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లను చేయనున్నట్లుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో బోనాలే ఇక్కడ ప్రజలకు ప్రాణాలని అభివర్ణించారు.ఉప్పల్ డివిజన్ లోని ఆలయాల నిర్వాహకులకు వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి బోనాల చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు.ఇంకా చెక్కులు రాని ఆలయాల నిర్వాహకులు వివరాలను తన దృష్టికి తేవాలని సూచించారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లి చెక్కులు మంజూరు చేయిస్తామన్నారు. ఈ సందర్భంగా డివిజన్ లోని

ఉప్పల్ పోచమ్మ దేవాలయం, బంగారు మైసమ్మ దేవాలయం న్యూ శాంతి నగర్, ఉప్పల్ ఈదమ్మ దేవాలయం, పోచమ్మ దేవాలయం పద్మావతి కాలనీ, ఉప్పలమ్మ దేవాలయం గాంధీ నగర్, నల్లపోచమ్మ దేవాలయం గాంధీ నగర్, పోచమ్మ దేవాలయం మల్ల బస్తీ భారత్ నగర్, ఎల్లమ్మ దేవాలయం ఉప్పల్ హిల్స్, ఇష్ట ఐశ్వర్య ఉప్పలమ్మ తల్లి దేవాలయం ఉప్పల్ మెయిన్ రోడ్, బోపాన్ చెరువు కట్ట మైసమ్మ దేవాలయం ఉప్పల్ బగాయత్, బంగారు మైసమ్మ తల్లి శ్రీనగర్ కాలనీ, భూలక్ష్మి దేవాలయం న్యూ భారత్ నగర్, బంగారు మైసమ్మ దేవాలయం కావేరి నగర్, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ఉప్పల్ వెజిటేబుల్ మార్కెట్, తదితర ఆలయాల నిర్వాహకులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో బకారం లక్ష్మణ్

, బిక్కు మల్ల అంజయ్య గుప్తా,ఈగ ఆంజనేయులు,మందుములజగన్ రెడ్డి,తుమ్మల



దేవి రెడ్డి,సల్లా ప్రభాకర్ రెడ్డి,గండు భాస్కర్ రెడ్డి,గుమిడెల్లి నర్సింగ్ రావు,శ్రీనివాస్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,తుమ్మల దేవేందర్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,మోహన్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బోనాల పండుగకు ముందస్తు ఏర్పాట్లపై బీఆర్ఎస్ పార్టీ విజ్ఞప్తి

- మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేత



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్ ):** బోనాల పండుగను పురస్కరించుకొని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న దేవాలయాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరపున మున్సిపల్ కమిషనర్ గారికి విజ్ఞప్తి చేశారు.ఈ నెల 20వ తేదీన బోనాల పండుగ జరగనున్న నేపథ్యంలో, ప్రజల ఆత్మీయతకు అద్దంపట్టే విధంగా ఆలయాల వద్ద పూల అలంకరణ, రంగుల వెలిగింపులు, విద్యుత్ దీపాలు, శబ్ద వ్యవస్థల ఏర్పాట్లు చేయాలని పార్టీ నాయకులు కోరారు. ముఖ్యంగా మహిళలు, భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండుగలో పాల్గొనే విధంగా ఆలయాల వద్ద పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయాలు, తాత్కాలిక శౌచాలయాలు ఏర్పాటు చేయాలని, దేవాలయాలకు వెళ్లే రహదారులపై గుంతలు పూడ్చి, స్ట్రీట్ లైట్లను పునరుద్ధరించాలంటూ నగర బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరిమహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, లేతకుల మాధవి రఘుపతి రెడ్డితో కలిసి మున్సిపల్ కమీషనర్ త్రిలేశ్వర్ రావుకు వినతిపత్రం అందచేశారు.

గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బోనాల పండుగను ఘనంగా నిర్వహించిన తీరును గుర్తుచేసిన బీఆర్ఎస్ నాయకులు, ఈ ఏడాది కూడా అదే ఉత్సాహంతో, ప్రజల మనోభావాలకు తగిన ఏర్పాట్లు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభు, జావీద్ ఖాన్, మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా, బాలరాజు,యాసారం శ్రీనివాస్, కోనేటి వెంకట్, పింగలి జోగిరెడ్డి, గడీల జగన్ రెడ్డి, శ్యామల నరసింహ, అశోక్, సతీష్, మల్లం వెంకటేష్ గౌడ్, ఉపేందర్, కిరణ్ నాయక్, శంకర్ రావు, పాశం నరేందర్, కిరణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# యూజీడీ అభివృద్ధి పనులలో వేగం పెంచాలి...

- అధికారులను కోరిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి
- కాలనీ వాసులతో కలిసి అయోధ్య నగర్ నుండి సుమ కాలనీ మీదుగా నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల పరిశీలన



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మొదటి వార్డులో రూ.80 లక్షల వ్యయంతో అయోధ్య నగర్ నుండి సుమ కాలనీ మీదుగా చెరువు వరకు చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పైపులైన్ పనులలో వేగం పెంచాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధికారులను కోరారు. కాలనీ ప్రజలతో కలిసి పనులను పరిశీలించారు. వర్షాలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాలని అలాగే కాలనీ



పరిధిలోని ప్రజలు తమ తమ ఇండ్లకు వ్యక్తిగత లైన్లను అధికారుల, కాంట్రాక్టర్ సమన్వయంతో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఎంతటి వరదలు వచ్చినా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుతో అయోధ్య నగర్, సుమ కాలనీ ప్రజలకు వరద నీటి సమస్య తలెత్తదన్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందని, మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య నిర్వహణ క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. అలాగే సీసీ రోడ్డు పునర్నిర్మాణం పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు నిర్మల, బీఆర్ఎస్ నాయకులు, సుమ కాలనీ అధ్యక్షులు పన్నాభాయ్, ఖైసర్,అక్షిత్ యాదవ్,శ్యామ్ రావు, చంద్రశేఖర్, శరత్, అనిల్, బాబూరావు, రామకృష్ణ రావు, జ్యోతి, శారదా తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ బాటలో తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికై నిరంతరం కృషి : నెమలి అనిల్ కుమార్



**ఉప్పల్, జూలై 11( నమస్తే హైదరాబాద్ ):** తమ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "బస్తీ బాట" కార్యక్రమం లో ప్రజల దగ్గరనుండి తెలుసుకున్న సమస్యలకోసం నిరంతరం కృషి చేస్తున్నామని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ తెలియజేశారు. శుక్రవారం ఉదయం పఠాన్ బస్తీలో మరొకసారి పర్యటించి మంచినీటి సమస్య పరిష్కారానికై అధికారులతో మాట్లాడడం జరిగింది. పఠాన్ బస్తీలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని జలమండలి అధికారులకు దృష్టికి తీసుకెళ్లినట్లు నెమలి అనిల్ కుమార్ తెలిపారు. అవసరమైతే నూతన మంచినీటి పైపు లైన్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరగా వారు సానుకూలంగా స్పందించినట్లు ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి టి.శ్రీకాంత్ రెడ్డి ,సంయుక్త కార్యదర్శి వి.శ్రీనివాస్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేష్ గౌడ్ ,అన్వర్ ,వెంకట్ ,ఇబ్రహీం,ఇస్రాత్ బనో, స్థానికులు పాల్గొన్నారు.

# రాజకీయ అస్త్రంగా మామిడి రైతు గోస.. ధర పతనానికి కారణం అదేనా..?



మామిడి ధర.. ఇప్పుడు రచ్చగా మారింది. ఏపీలో రాజకీయాన్ని రంజుగా మార్చింది. మద్దతు ధర అందకపోవడంతో రోడ్డెక్కిన రైతాంగం సమస్య రాజకీయ రంగు పులుముకుంది. ఎప్పుడూ లేనంతగా ఈ ఏడాది మామిడి ధర పతనానికి అసలు కారణమేంటి. మామిడి రైతుకు ఎందుకింత కష్టం వచ్చిందన్న దానికంటే మ్యాంగో ఫైట్ చేస్తున్న పొలిటికల్ పార్టీలదే పెద్ద సమస్యగా మారింది. కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు ఉన్నట్లే%% చిత్తూరు జిల్లాలో మామిడి రైతాంగం కష్టాలకు బోలెడన్ని కారణాలు ఉన్నాయి. గతంలో ఎప్పుడూ లేనంతగా మామిడి ధరలు పతనం కావడంతో కంటతడి పెడుతున్న రైతాంగం పండిన పంటను అమ్ముకోవడానికి నానా అగచాట్లు పడుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గణనీయంగా పెరిగిన సాగు విస్తీర్ణంతో పాటు ఈ ఏడాది దిగుబడి అమాంతంగా పెరగడంతో మామిడి కొనేవారు కరువయ్యారు. దీంతో మద్దతు ధర కోసం రోడ్డెక్కిన రైతాంగం సమస్య రాజకీయ అస్త్రంగా మారింది. అధికార ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోగా రైతుకు మాత్రం తీపి పంట చేదుగానే మిగిలిపోయింది. అసలు ఈ ఏడాది ఎందుకు మామిడి రైత కు ఎప్పుడూ లేనంత కష్టం వచ్చిందన్న విషయాలను ఆరా తీస్తే అనేక కారణాలు వెలుగు చూస్తున్నాయి.

చిత్తూరు జిల్లాలో మామిడి సాగు విస్తీర్ణం, దిగుబడిపై ఉద్యానవన శాఖ ఇస్తున్న లెక్కలను పరిశీలిస్తే కారణాలు అనేకం ఉన్నట్లు తెలుస్తోంది. చిత్తూరు జిల్లాలో 56 వేల హెక్టార్లలో మామిడి సాగు జరగా ఈ ఏడాది దిగుబడి 8.40 లక్షల టన్నుల మామిడి దిగుబడి జరిగింది. గతేడాది 56 వేల హెక్టార్ల లోనే మామిడి సాగు ఉండగా దిగుబడి మాత్రం దాదాపు 3.35 లక్షల టన్నులు దిగుబడి వచ్చింది. అంటే గతేడాది హెక్టార్‌కు 6 టన్నుల మామిడి దిగుబడి రాగా, ఈ ఏడాది హెక్టారు కు 15 టన్నుల మామిడి దిగుబడి అయింది. రైతు ఊహించనంత దిగుబడి రావడానికి వాతావరణ పరిస్థితులు కూడా ఏడాది అనుకూలించాయి. మరోవైపు ఏప్రిల్ మే వరకు వర్షాలు రావడంతో మామిడి సైజు విపరీతంగా పెరిగింది. మామూలుగా 350 నుంచి 400 గ్రాముల బరువు తో దిగుబడి వచ్చే మామిడి ఈ ఏడాది 700 నుంచి 750 గ్రాముల వరకు కాయ సైజు పెరిగింది. దీంతో హెక్టారుకు రెండింతల నుంచి మూడింతల దాకా దిగుబడి పెరిగింది.

ఇక మామిడి ధర విషయంలోనూ గతేడాదికి ఏడాది ధరకు ఎంతో వ్యత్యాసం ఉంది. గతేడాది టన్ను తోతాపూరి మామిడి రకం రూ. 22 నుంచి 26 వేల దాకా రైతులకు లభించింది. అయితే ఈ ఏడాది టన్ను ధర రూ. 10 వేలు కూడా అందరి పరిస్థితి నెలకొంది. పల్ప్ పరిశ్రమలు టన్నుకు రూ. 6 వేల దాకా ఇస్తుంటే ప్రభుత్వం ప్రోత్సాహక ధరగా టన్నుకు రూ.4 వేలు చెల్లిస్తోంది. ఈ లెక్కన టన్ను తోతాపూరి మామిడి కి రూ. 10 వేలు ధర దక్కుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అయితే చిత్తూరు జిల్లాలో మార్కెట్ యార్డ్‌ల వద్ద ర్యాంప్‌లు ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తున్న వ్యాపారులు టన్ను ధర రూ.3 వేలకు మించి ఇవ్వక పోవడంతో రైతుకు గిట్టుబాటు ధర అందడం లేదు. మరోవైపు పల్ప్ యాజమాన్యాలు టన్ను మామిడికి రూ. 8 వేలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించగా.. నష్టాలను సాకుగా చూపి టన్ను కు రూ.6 వేలు ఇచ్చేందుకు సిద్ధమయ్యాయి. అయితే రేటు కూడా ఇచ్చి కొనుగోలు చేయని పల్ప్ యాజమాన్యాల తీరు రైతులకు సంకటంగా మారింది. మరోవైపు ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహక ధర కూడా రైతుల ఖాతాలకు చేరకపోవడంతో రైతుకు మద్దతు ధర గాలిలో దీపంగా మారింది.

ఇక మరో కారణం రాష్ట్రంలో అన్నిచోట్ల ఒకేసారి మామిడి సీజన్ ప్రారంభం కావడం. గతేడాది ముందుగా కృష్ణ ఆ తరువాత ఇతర జిల్లాల నుంచి మామిడి దిగుబడి రాగా ఈ ఏడాది అంతటా ఒకేసారి మామిడి రైతు చేతికి అందింది. ఇక ఈ ఏడాది మామిడి గుజ్జు తయారీ పరిశ్రమలపైనా అనేక విమర్శలు రాగా మామిడి రైతుకు సరైన ధర లభించక పోవడానికి పల్ప్ యూనిట్ యాజమాన్యాలు కూడా ఒక కారణంగా భావిస్తున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 44 పల్ప్ ప్రాసెస్ యూనిట్లు ఉండగా ఈ ఏడాది 39 యూనిట్లు మాత్రమే మామిడి గుజ్జు తయారీ చేశాయి. గతేడాది పల్ప్ పరిశ్రమల్లో తయారైన మామిడి గుజ్జు ఎక్స్పోర్ట్ కాకపోవడంతో పెద్ద ఎత్తున నిల్వలు ఉండడం కూడా ఒక కారణం అయ్యింది. రూ. కోట్ల విలువచేసే పల్ప్ పరిశ్రమంలోనే ఉండిపోవడంతో ఈ ఏడాది ప్రాసెస్ చేయడానికి ముందుకు రాని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రతి ఏటా మే 20 తరువాత పల్ప్ యూనిట్లు ప్రాసెసింగ్ ప్రారంభిస్తుండగా ఈ ఏడాది మాత్రం అందుకు భిన్నంగా జూన్ 7 న గుజ్జు పరిశ్రమలు తెరుచుకున్నాయి. దీంతో ఒకేసారి మామిడి దిగుబడి రావడం, రైతులు పల్ప్ ఇండస్ట్రీస్ కు మామిడిని విక్రయించేందుకు ప్రయత్నం చేయడంతో గందరగోళం నెలకొంది. దిగుబడికి తగ్గట్టుగా డిమాండ్ లేకపోవడం కూడా సమస్యగా మారిపోయింది.

చిత్తూరు జిల్లాలో ఇప్పటిదాకా 2.42 లక్షల టన్నుల మామిడి పల్ప్ యూనిట్లు కొనుగోలు చేయగా ఇంకా పొలాల్లోనే 1.48 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి ఉండిపోయింది. జిల్లాలో ఈ ఏడాది 5 లక్షల టన్నుల తోతాపురి మామిడి దిగుబడి వచ్చినట్లు అధికార యంత్రాంగం అంచనా వేస్తోంది. మరో రెండు వారాల్లో మామిడి సీజన్ ముగుస్తుండగా.. ఇప్పటికీ పల్ప్ పరిశ్రమల వద్ద అమ్మకానికి మామిడి ట్రాక్టర్లు బారులు తీరిన పరిస్థితి నెలకొంది. మద్దతు ధర ఎందుకు ఇవ్వలేదు, మామిడి కొనుగోలులో జాప్యం ఎందుకు జరుగుతోందని ప్రతిపక్షం ప్రశ్నిస్తుంటే గతంలో ఎప్పుడూ లేనట్లు మామిడి రైతుకు ప్రోత్సాహక ధర కల్పించిన ప్రభుత్వం తమదని టిడిపి చెబుతోంది. అధికార విపక్షాల మధ్య మ్యాంగో వార్ పీక్స్ కు చేరుకుంటుండగా మద్దతు ధర విషయంలో మాత్రం మామిడి రైతులకు సమస్య గానే మిగిలింది.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల తీర్మానంపై హర్షం వ్యక్తం

**బీసీల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం**

**కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యం**

**కాంగ్రెస్ పార్టీకి బీసీలు అండగా ఉంటారు**

**42 శాతం రిజర్వేషన్ తీర్మానం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి, మంత్రి ఎమ్మెల్యే ఫ్లెక్సీ కి పాలాభిషేకం.**



**నమస్తే హైదరాబాద్ :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని పలువురు బీసీ సంఘం నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని పెరిక కల్యాణ మండపంలో విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం మంత్రివర్గం తీర్మానం చేసి ఆర్డినెన్స్ తీసుకు రావడానికి నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఆర్. కృష్ణయ్య బీసీ సంఘం డివిజన్ అధ్యక్షులు కాసాని శివ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ సభలో, జోడో యాత్రలో తమ నాయకుడు రాహుల్ గాంధీ జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని చేసిన డిమాండ్ ప్రకారం తొలిసారిగా తెలంగాణలో అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉ ందన్నారు. బీసీల సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. బలహీన వర్గాలు బలోపేతం అయ్యేందుకు ఈ బిల్లు ఎంతో దోహదపడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలు అండగా నిలవాలన్నారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు భాషాబోయిన భాస్కర్, యాదవ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఈదుల కృష్ణయ్య, బీసీ సంఘం నాయకులు కందుల కోటేశ్వరరావు, రామినేని శ్రీనివాసరావు, చింతలపాటి శ్రీనివాసరావు, పుల్లూరి అచ్చయ్య, బడేటి వెంకటేశ్వర్లు, మూసి శ్రీనివాస్, నక్క చంద్రం, బుడిగెం నరేష్ ( నాని), ఆర్. కృష్ణయ్య బీసీ సంఘ డివిజన్ అధ్యక్షులు కాసాని శివ, చిలక రమేష్, పిట్టల లక్ష్మయ్య, మూసి మట్టయ్య, వీరబాబు, రామయ్య, సైదిబాబు, మైలారి శెట్టి సైదయ్య, అమరగాని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి భక్తులకు అలెర్ట్.. బ్రహ్మోత్సవాల డేట్ వచ్చేసింది.




**నమస్తే హైదరాబాద్ :**కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు టీటీడీ ఏర్పాట్లు మొదలు పెట్టింది. ఈ మేరకు టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి టీటీడీ ఉన్నతాధికారుల తో జరిపిన సమీక్ష దిశా నిర్దేశం చేశారు. తిరుమలలోని అన్నమయ్య భవన్ లో అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన అదనపు ఈవో చేపట్టబోయే ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. ఈ మేరకు పలు సూచనలు చేశారు.

ఇవే శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల ముఖ్య అంశాలు%సెప్టెంబర్ 16న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 23న శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేయనున్నారు. మర్నాడు అంటే సెప్టెంబర్ 24న సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ధ్వజారోహణం చేనున్నారు. కాగా ఈ బ్రహ్మోత్సవాల్లో అత్యంత కీలక గట్టమైన గరుడ వాహన సేవ సెప్టెంబర్ 28వ తేదీన జరగనుంది. అక్టోబర్ 1న రథోత్సవం, 2 న జరిగే చక్రస్నానం తో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.ప్రతిరోజూ ఉదయం 8 నుండి 10 గంటల వరకు, సాయంత్రం 7 నుండి 9 గంటల వరకు స్వామివారి వాహన సేవలను టీటీడీ నిర్వహించనుంది. బ్రహ్మోత్సవాలు జరిగే రోజుల్లో భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకుని ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేసింది. వృద్ధులు, దివ్యాంగులు, చంటి పిల్లల తల్లిదండ్రులు, ఎన్ఆర్ఐ, దాతల దర్శనాలు కూడా రద్దు చేసింది. విజిలెన్స్, పోలీసు విభాగాల సమన్వయంతో పటిష్ట భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించనున్న టీటీడీ రోడ్ మ్యాప్ లు, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని నిర్ణయించింది. భక్తులకు దర్శన క్యూలైన్లు, మాడ వీధుల్లోని గ్యాలరీలు, ముఖ్యమైన ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అన్న ప్రసాదాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు ఈఓ అధికారులను ఆదేశించారు. భక్తుల అవసరాలకు అనుగుణంగా ఇంజనీరింగ్ పనులు చేపట్టాలని ఆదేశించారు.గ్యాలరీల్లో భక్తులకు సమస్యలు తలెత్తకుండా మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచేందుకు అదనపు సిబ్బందిని తీసుకోవాలన్నారుభక్తులను ఆకట్టుకునే విధంగా విద్యుత్ అలంకరణలు, ఫల, పుష్ప ప్రదర్శన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శ్రీవారి సేవకులుగా యువతీ, యువకులను ఆహ్వానించి భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. సెప్టెంబర్ 27న రాత్రి 9 నుండి 29 వరకు ఉదయం 6 గంటల వరకు తిరుమల ఘాట్ రోడ్లలో ద్విచక్ర వాహనాలకు అనుమతి నిరాకరించింది. భక్తుల రద్దీకి తగ్గట్టుగా లడ్డూల నిల్వ ఉంచుకోవాలని ఆదేశించారు.

# కోదాడ నియోజకవర్గ పశువైద్య శాఖ మెరుగైన సేవలకు అత్యవసర సమావేశం




**నమస్తే హైదరాబాద్ :**గౌరవనీయ కోదాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీమతి నలమాద ఉత్తమ్ పద్మావతి గారి ఆదేశాను సారం వారి అభివృద్ధి ప్రాధాన్యతా శాఖల్లో ఒకటి గా చేర్చబడిన పశువైద్య శాఖాభివృద్ధికి కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలలో నియోజకవర్గ పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక అధికారి. డా .దాచేపల్లి శ్రీనివాసరావు ఈ క్రింది అంశాలపై చర్చించి గౌరవ శాసన సభ్యుల వారికి సమర్పించడానికి అభివృద్ధి ప్రణాళిక తయారు చేయనైనది.

దశాబ్దకాలం క్రితం ఆపివేసిన గొర్రెల పెంపకం దారులకు ఉచిత నత్తలనివారణ మందుల కార్యక్రమం రాష్ట్రం లో ఎక్కడా లేకున్నా కోదాడ నియోజక వర్గంలో తొలిగా పునఃప్రారంభం కొరకు నియోజకవర్గం పరిధిలో అన్ని గ్రామాల్లో ఉన్న గొర్రెలు మేకల పెంపకం దారుల జీవాలకు ఉచిత నత్తలనివారణ మందుల పంపిణీ శాసన సభ్యుల వారి సహకారంతో త్వరలో పండుగవాతావరణంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని అందుకు కావాల్సిన ప్రచారం ఏర్పాట్లు చేసుకోవాలని పశువైద్య సహాయ శస్త్రచికిత్సకులకు సూచించారు.

పశువైద్యశాలల్లో మెరుగైన వైద్యసౌకర్యాలకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటులో భాగంగా, కోదాడ ప్రాంతీయ పశువైద్యశాల నూతన భవనం నిర్మాణానికి ఒక కోటి ఇరవై అయిదు లక్షలు, నియోజకవర్గం లోని 11 ప్రాథమిక పశువైద్య కేంద్రాలు , 19 పశు ఆరోగ్య ఉపకేంద్రాలలో అవసరం ఉన్న చోట 55 లక్షలు 45 లక్షలతో నూతన భవనాలు, అదనపు గదులు, శౌచాలయాలు, ప్రహరీ గోడల నిర్మాణం, ట్రెవిస్ మరియు ట్రావిస్ షెడ్స్, రైతుల సౌకర్యంకోసం వసతుల ఏర్పాటు తదితర నిర్మాణాలకు ప్రతీ మండలం నుండి అవసరాలు సేకరించి మొత్తం 6.0 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు ప్రణాళికలు తయారు చేయనైనది.

పశువైద్యశాలల్లో మందుల కొరతను నివారించి పశుపోషకులకు నిరంతరం ఆటంకంలేని వైద్యసేవలకోసం అవసరమైన అన్ని మందులను సంవత్సరం అంతా పంపిణీ చేయడానికి ఆమోదం తెలిపిన గౌరవ శాసన సభ్యుల ఆదేశాను సారం అన్ని పశువైద్యశాలలకు అవసరమైన అత్యవసర మందుల జాబితాను శాసన సభ్యుల వారికి సమర్పించడానికి సిద్ధం చేయనైనది.

గ్రామాల్లో ఉన్న పెరటికోళ్లు ఆరోగ్యంగా ఉన్నప్పుడే వాణిజ్య కోళ్ల ఫారాలు సైతం రోగాలకు దూరంగా ఉంటాయని అందుకోసం కొక్కెరరోగం కోళ్ల మశూచి టీకాలు సైతం ఉచితంగా అందించడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది.

వర్షాకాలంలో ముఖ్యంగా గొర్రెలు దొబ్బ సంబంధిత రోగాలు కాలి పుండ్లు మూతి వాపు బారిన పడే అవకాశం ఉన్నందున గొర్రెలకు గాలికుంటు టీకా , గురకరోగం టీకా మూతివాపురోగం నివారణ టీకా తప్పని సరిగా వేయాలని అప్పుడే జీవాల పెంపకందారుల జీవితాలు లాభాలబాటలో నడుస్తాయని పశువైద్యశాల సూచించారు.

నియోజకవర్గంలో ని శాఖ సమస్యలు విన్నవించిన వెంటనే సానుకూలంగా స్పందించి మౌలికవసతుల ఏర్పాటు మర్ర్యు మందుల ఏర్పాటుకు ఆదేశాలిచ్చి వాటి అమలుకు ప్రతీ రోజు పర్యవేక్షిస్తున్న గౌరవ శాసన సభ్యుల వారి నమ్మకాన్ని నిలబెడుతూ పశు వైద్యులంతా గ్రామాల్లో పశువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ పశుపోషకులకు మెరుగైన సేవలు అందించాలని పశువైద్యులకు సూచించారు.

సమీక్షా సమావేశములో స్థానిక అసిస్టెంట్ డైరెక్టర్ డా. పి. పెంటయ్య నియోజక వర్గ 11 ప్రాథమిక పశువైద్య కేంద్రాల పశువైద్య శస్త్రచికిత్సకులు పాల్గొన్నారు.

# కృష్ణా, గోదావరి నదులకు వరద ప్రవాహం

**నమస్తే హైదరాబాద్ :**తెలుగు రాష్ట్రాల్లో ప్రాజెక్టులు నిండు కుండను తలపిపిస్తున్నాయి. ఎగువ రాష్ట్రాల్లో కురిసిన భారీ వర్షాలతో కృష్ణా, గోదావరి నదులకు వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో కృష్ణా నది, గోదావరి నది కింద ఉన్న ప్రాజెక్టులు జలకళ సంతరించుకున్నాయి.

ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో తుంగభద్ర డ్యాంకు కృష్ణమ్మ బిరబిరా పరుగులు పెడుతోంది. దీంతో ప్రాజెక్టు నిండుకుండను తలపిస్తోంది. తుంగభద్ర డ్యాంకు వరద కొనసాగుతుండడంతో 11 గేట్లు ఎత్తివేత నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రజెంట్ తుంగభ్రదకు ఇన్ ఫ్లో 42వేల 290 క్యూసెక్కులు కాగా.. అవుట్ ఫ్లో 40వేల 231 క్యూసెక్కులుగా ఉంది. డ్యాం పూర్తి స్థాయి నీటి మట్టం 1633 అడుగులు కాగా.. ప్రస్తుత నీటి మట్టం 1624.86 అడుగులుఉంది.

తుంగభద్ర డ్యాం నుంచి కర్నూలు జిల్లా సుంకేసుల ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. సుంకేసుల ప్రాజెక్టు పూర్తి స్థాయిలో జలకళ సంతరించుకుంది. ప్రజెంట్ 13గేట్లు ఎత్తి శ్రీశైలం జలాశయానికి నీటిని విడుదల చేస్తున్నారు అధికారులు. రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం 1.20 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం నీటి నిల్వ 0.68 టీఎంసీలుగా ఉంది.

శ్రీశైలం డ్యామ్ కు వరద ఉధృతి కొనసాగుతోంది. ప్రాజెక్టు 3 గేట్లు 10 అడుగుల మేర ఎత్తినీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో కృష్ణమ్మ నాగార్జునసాగర్ వైపు పరుగులు పెడుతోంది. శ్రీశైలం జలాశయానికి మొత్తంగా ఇన్ ఫ్లో 1 లక్ష 48 వేల 696 క్యూసెక్కులు ఉండగా అవుట్ ఫ్లో 1 లక్ష 48 వేల 734 క్యూసెక్కులుగా ఉంది శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.80 అడుగులుగా ఉంది. పూర్తిస్థాయి నీటినిల్వ 215 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 203. టీఎంసీలుగా ఉంది. శ్రీశైలం కుడి ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉ త్పత్తి పూర్తిస్థాయిలో కొనసాగుతుంది.

శ్రీశైలం ప్రాజెక్ట్ నుంచి నీటిని విడుదల చేయడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. ప్రస్తుతం ఇన్ ఫ్లో 1,18,167, ఔట్ ఫ్లో 5,612 క్యూసెక్కులుగా ఉ న్నాయి. పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 543.60 అడుగులకు చేరుకుంది. నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్ట్‌కు భారీగా వరద చేరుతుంది. ఒక్క గేటును ఎత్తి నీటిని విడుదల చేశారు అధికారులు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 700 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 693 అడుగులకు చేరుకుంది. ఇన్ ఫ్లో 4,433, ఔట్ ఫ్లో 4,346 క్యూసెక్కులుగా ఉంది.



# సినిమా



## పెద్ద హీరోహీరోయిన్స్ లేరు.. గ్లామర్ సాంగ్స్ లేవు.

ఇప్పటివరకు భారతీయ సినిమా ప్రపంచంలో, 'దృశ్యం,' 'కోల్డ్ కేస్,' 'యు-టర్న్,' 'రాట్సాసన్' వంటి చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అయితే సినిమాలే కాకుండా ఇప్పుడు ఓ కొత్త చిత్రం ఓటీటీని షేక్ చేస్తుంది. ఇది ప్రేక్షకులను ఆద్యంతం ఆక్టట్టుకుంటుంది. అలాగే ఈ సినిమాలోని సస్పెన్స్ కథ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుతుంది. ఈ చిత్రంలో ట్విస్టులు అనుక్షణం ప్రేక్షకులను కట్టిపడేస్తాయి. అలాగే ఇందులో స్టార్ హీరోహీరోయిన్స్ లేరు.. స్పెషల్ సాంగ్స్ లేకపోయినప్పటికీ మంచి రెస్పాన్స్ వస్తుంది. ఇంతకీ ఆ సినిమా పేరెంటో తెలుసా.. ?ఇందులో సూపర్ స్టార్లు లేరు లేదా భారీ బడ్జెట్ లేదు, కానీ కథ, మానసిక మలుపులు మిమ్మల్ని కట్టిపడేస్తాయి. ఆ సినిమా భయానక వాతావరణం, ఆశ్చర్యకరమైన సీన్స్, అస్పష్టమైన పాత్రలు సోషల్ మీడియాలో, విమర్శకులలో చర్చను సృష్టించాయి. తెలుగు, తమిళ భాషలలో ఒకేసారి చిత్రీకరించబడిన థ్రిల్లర్ మిస్టరీ చిత్రం 'ఎలెవెన్'. ఈ చిత్రంలో రియా హరి ప్రధాన పాత్రలో నటించారు. అలాగే నవీన్ చంద్ర, శశాంక్, అభిరామి, దిలీపన్, రితిక, ఆడుకలం నరేన్, రవివర్మ, అర్జై కీలకపాత్రలు పోషించారు.

'ఎలెవెన్' కథ విశాఖపట్నంలో జరుగుతున్న రహస్య హత్యల చుట్టూ తిరుగుతుంది. కవలలను మాత్రమే చేర్చుకునే ట్విన్ బర్డ్స్ అనే పాఠశాలకు సంబంధించిన సీరియల్ కిల్లర్ కేసును పరిష్కరించడానికి బాధ్యత వహించే ఇన్స్పెక్టర్ పాత్రను నవీన్ చంద్ర పోషిస్తాడు. దర్యాప్తు సమయంలో అరవింద్ అనేక షాకింగ్ రహస్యాలను తెలుసుకుంటాడు. 'ఎలెవెన్' మే 16, 2025న థియేటర్లలో విడుదలై మంచి రెస్పాన్స్ అందుకుంది. బాక్సాఫీస్ వద్ద రూ. 6.8 కోట్లు వసూలు చేసింది, అందులో రూ. 5 కోట్లు తమిళనాడు నుండి వచ్చాయి. ఈ చిత్రానికి లోకేష్ అజ్జల్స్ దర్శకత్వం వహించగా, డి. ఇమ్మాన్ సంగీతం సమకూర్చారు. ప్రస్తుతం ఈ సినిమాతమిళ వెర్షన్ ఆహా తమిళ్, తెలుగు వెర్షన్‌ను అమెజాన్ ప్రైమ్ వీడియోలో చూడవచ్చు.



## బీపీ, డయాబెటిస్ ఉన్నవారు అరటిపండ్లు తింటే ఏమవుతుంది..?



డయాబెటిస్ అనేది ఒక జీవక్రియ రుగ్మత, దీనికి సకాలంలో చికిత్స చేయకపోతే బాధితులకు అది తీవ్రమైన హాని కలిగించవచ్చు. శరీరంలో ఇన్సులిన్ సరిగ్గా పనిచేయనప్పుడు డయాబెటిస్ వస్తుంది. ఇన్సులిన్ అనేది క్లోమంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్. శరీరంలో చక్కెర పరిమాణాన్ని నియంత్రించడం దీని పని. మనం ఏం తిన్నా, తాగినా, మన శరీరం దానిని కార్బోహైడ్రేట్‌లుగా విచ్ఛిన్నం చేసి చక్కెరగా మారుస్తుంది. దీని తరువాత, ఇన్సులిన్ అనే హార్మోన్ శరీర కణాల నుండి చక్కెరను గ్రహించి శక్తిగా మారుస్తుంది. కానీ, డయాబెటిస్ వచ్చినప్పుడు, శరీరం ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గుతుంది. లేదా ఇన్సులిన్ సరిగ్గా పనిచేయదు. ఈ పరిస్థితిలో రక్తంలో చక్కెర పరిమాణం చాలా పెరుగుతుంది. అయితే, బీపీ, షుగర్ బాధితులు అరటి పండు తింటే ఏమౌతుందో తెలుసా..?రక్తంలో పెరిగిన చక్కెర స్థాయి శరీరానికి అనేక విధాలుగా హాని కలిగించడం ప్రారంభిస్తుంది. అందుకే డయాబెటిక్ రోగులు తమ ఆహారంపై ఎక్కువ శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా చక్కెరను పూర్తిగా నివారించాలని సలహా ఇస్తారు. ఇప్పుడు డయాబెటిక్ రోగులు అరటిపండ్లు తినవచ్చా లేదా అనే ప్రశ్న తలెత్తుతుంది? ఈ విషయం గురించి పలువురు డైటీషియన్లు, వైద్య నిపుణులు చెబుతున్న ప్రకారం..మధుమేహం లేదా ప్రీ-డయాబెటిస్‌తో బాధపడుతున్న వ్యక్తులు వీలైనంత వరకు అరటిపండ్లకు దూరంగా ఉండాలి. కానీ అరటిపండ్లలో పొటాషియం, విటమిన్ సి, ఫైబర్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా మంచిది. కానీ వాటిని తినడానికి ఒక మార్గం ఉంది.

నిపుణుల అభిప్రాయం ప్రకారం, మీకు డయాబెటిస్ ఉంటే రోజుకు ఒక అరటిపండు తినవచ్చు. అయితే, అరటిపండ్లలో సహజ చక్కెర అధికంగా ఉంటుంది కాబట్టి, దానిని ప్రోటీన్ మూలంతో కలిపి తీసుకోవడం మంచిది. అరటిపండ్ల గ్లైసెమిక్ ఇండెక్స్ 51. ఇతర తక్కువ %+×% మూలాలు లేదా ప్రోటీన్ వనరులతో వాటిని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. ఇది కాకుండా, ఎక్కువగా పండిన అరటిపండ్లను తినకుండా ఉండండి.అయితే, గోధుమ రంగు మచ్చలు ఉన్న చిటా అరటిపండ్లను మాత్రం తినకూడదని నిపుణులు చెబుతున్నారు. అరటిపండుపై ఉన్న ఈ గుర్తులు అరటిపండులోని స్టార్చ్ సహజ చక్కెరగా మారిందని సూచిస్తాయి.. అదనపు సహజ చక్కెర మధుమేహ రోగులకు హానికరం. ఈ ప్రత్యేక విషయాలను దృష్టిలో ఉంచుకోవడం ద్వారా, మీ ఆరోగ్యానికి హాని కలిగించకుండా అరటిపండ్లను మీ ఆహారంలో భాగంగా చేసుకోవచ్చు.

## కొత్తిమీరతో 12 అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు.



మనం వంటల్లో చాలా రకాల ఆకుకూరలు ఉపయోగిస్తాము. వాటిలో అత్యంత ప్రత్యేకమైనది కొత్తిమీర ఆకు. కొత్తిమీర ప్రతి ఆహారం రుచి, వాసనను పెంచుతుంది. ఈ ఆకులు రుచిని పెంచడమే కాకుండా మన శరీరానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. ఆయుర్వేదంలో కొత్తిమీరను ఔషధంగా పరిగణిస్తారు. కొత్తిమీరను అనేక సాంప్రదాయ వైద్య విధానాలలో కూడా ఉపయోగిస్తారని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

కొత్తిమీర ఆకులలో అవసరమైన విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. వీటిలో విటమిన్లు %ూ, జ, ఖ% ఉంటాయి. ఇవి కళ్ళు, చర్మం, ఎముకలకు చాలా ముఖ్యమైనవి. దీనితో పాటు, ఫోలేట్, కాల్షియం, పొటాషియం, ఇనుము, మెగ్నీషియం వంటి మూలకాలు కూడా ఇందులో కనిపిస్తాయి. కొత్తిమీర జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో ఈ ఆకులను నమలడం లేదా వాటి నీరు త్రాగడం వల్ల గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. కొత్తిమీరలో ఉండే విటమిన్ సి శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీర రోగనిరోధక శక్తి బాగున్నప్పుడు, జలుబు, దగ్గు, జ్వరం వంటి కాలానుగుణ వ్యాధులు త్వరగా రావు. కొత్తిమీరలోని పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది కొలెస్ట్రాల్‌ను కూడా సమతుల్యం చేస్తుంది. యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ ఎ చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. ఇది శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది. కొత్తిమీర నీరు శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగించడంలో సహాయపడుతుంది. ఇది కాలేయం, మూత్రపిండాలు సరిగ్గా పనిచేసేలా చేస్తుంది. కొత్తిమీరలోని ఫోలేట్ గర్భిణీలు, వారి పుట్టబోయే బిడ్డ ఆరోగ్యానికి చాలా అవసరం. గర్భధారణ సమయంలో ఇది పోషకాలకు మంచి వనరుగా ఉంటుంది.



## బాగా ఆడుతున్నాడు అనుకునేలోపే.. మరోసారి ముంచేసిన ట్రిపుల్ సెంచరీ వీరుడు!

లార్డ్స్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరుగుతున్న మూడో టెస్టు ఆసక్తికరగా సాగుతోంది. ఇరు జట్లు హెూరాహెూరీగా పోటీ పడుతున్నాయి. తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 387 పరుగులు చేసి ఆలౌట్ అయింది. తొలి రోజు 4 వికెట్లు మాత్రమే కోల్పోయిన ఇంగ్లాండ్ రెండో రోజు బుమ్రా దెబ్బకు ఆలౌట్ అయింది. ఆ తర్వాత తొలి ఇన్నింగ్స్‌కు టీమిండియాకు ఓపెనర్ యశస్వి జైస్వాల్ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చాడు. మూడు ఫోర్లతో మంచి జోష్‌లో కనిపించిన జైస్వాల్.. అదే ఊపులో జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. దీంతో టీమిండియా 13 పరుగులకే తొలి వికెట్ కోల్పోయింది.

ఇక వన్‌డౌన్‌లో వచ్చిన కరుణ్ నాయర్, మరో ఓపెనర్ కేఎల్ రాహుల్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను నిలబెట్టే ప్రయత్నం చేశాడు. రెండో వికెట్‌కు ఇద్దరూ కలిసి హాఫ్ సెంచరీ పార్ట్నర్‌షిప్ నెలకొల్పారు. ఈ క్రమంలో కరుణ్ నాయర్ బాగా ఆడుతున్నట్లు కనిపించాడు. చాలా ఏళ్ల తర్వాత టీమిండియాలోకి రీఎంట్రీ ఇచ్చిన నాయర్‌కు ఈ సిరీస్‌లో మంచి ఇన్నింగ్స్ లేదు. తొలి మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లోనే డకౌట్ అయ్యాడు. ఆ తర్వాత కూడా పెద్ద స్కోర్లు కొట్టలేదు. తొలిసారి మంచి టచ్‌లో కనిపించాడు. చూడచక్కటి షాట్లు ఆడాడు. హమ్మయ్యా.. నాయర్ నుంచి ఒక మంచి స్కోర్ రాబోతుంది అనుకున్న టైమ్‌లో బెన్ స్టోక్స్ బౌలింగ్‌లో జో రూట్‌కు క్యాచ్ ఇచ్చి అవుట్ అయ్యాడు.

ఈ సారి కచ్చితం హాఫ్ సెంచరీ చేస్తాడని అనుకుంటే.. 62 బంతుల్లో 4 ఫోర్లతో 40 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. ఈ సిరీస్‌లో నాయర్‌కు ఇదే అత్యధిక స్కోర్. 2016లో టీమిండియా తరపున ట్రిపుల్ సెంచరీ కొట్టిన నాయర్ నుంచి అలాంటి ఇన్నింగ్స్‌ను క్రికెట్ అభిమానులు కోరుకుంటున్నారు. కానీ, నాయర్‌కు మాత్రం పాపం ఏదీ కలిసి రావడం లేదు. మంచి స్టార్ట్ లభించినా.. అది పెద్ద ఇన్నింగ్స్‌గా మారడం లేదు. మరి చూడాలి.. 40 పరుగుల ఇన్నింగ్స్ ఇచ్చిన కాన్ఫిడెన్స్‌తో రెండో ఇన్నింగ్స్‌లో అయినా నాయర్ పెద్ద ఇన్నింగ్స్ ఆడతాడో లేదో చూడాలి.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..